RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం





Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 12 || సంచిక : 57 || గుంటూరు || శనివారం, జూన్ 28, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

# కొత్త ప్లాన్‌లతో జగన్ వ్యూహాలు





- రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫేస్టో
- తనను జైలుకు పంపడానికి కూటమి ప్రభుత్వం రెడీ అవుతుందని భావిస్తున్నారు
- అందుకోసమే ఐదు వారాల పాటు ఉద్యమ కార్యాచరణను ప్లాన్ చేశారు
- నేతలను నియోజకవర్గాలలో యాక్టివ్ చేయడానికి సిద్ధం చేస్తున్నారు
- ఇకపై తన పర్యటనలపై కూడా ఆంక్షలు ఖచ్చితంగా ఉంటాయని భావించిన జగన్ నియోజకవర్గాల్లోనే జనం వద్దకు నేతలను పంపి వారిని నాలుగేళ్ల ముందే ఎన్నికలకు సిద్ధం చేయాలని రెడీ అవుతున్నారు

**విజయవాడ**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మానసికంగా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. తనను జైలుకు పంపడానికి కూటమి ప్రభుత్వం రెడీ అవుతుందని భావిస్తున్నారు. అందుకోసమే ఐదు వారాల పాటు ఉద్యమ కార్యాచరణను ప్లాన్ చేశారు. నేతలను నియోజకవర్గాలలో యాక్టివ్ చేయడానికి సిద్ధం చేస్తున్నారు. ఇకపై తన పర్యటనలపై కూడా ఆంక్షలు ఖచ్చితంగా ఉంటాయని భావించిన జగన్ నియోజకవర్గాల్లోనే జనం వద్దకు నేతలను పంపి వారిని నాలుగేళ్ల ముందే ఎన్నికలకు సిద్ధం చేయాలని రెడీ అవుతున్నారు. అయితే నాలుగేళ్ల ముందు నుంచి నేతలు ఏ మేరకు గ్రౌండ్ లెవెల్ లోకి కాలు మోపుతారన్నది మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. జగన్ వస్తే తప్ప నేతలు కదలని పరిస్థితులున్నాయి. ఒకవైపు మద్యం కేసు, మరొక వైపు సింగయ్య మృతి కేసు ఇలా వరస కేసులు జగన్ ను చుట్టుముట్టేలా కనపడుతున్నాయి. మద్యం కేసులో ఇప్పటికే తొమ్మిది మందిని అరెస్ట్ చేసిన స్పెషల్ ఇన్విస్టిగేషన్ - మిగతా3లో



## గిన్నిస్ బుక్‌లోని బాబు మోసాలు, దుర్మార్గాలు

- ప్రజలకు ఎన్నికల వేళ హామీలను ఎంత తేలికగా ఇచ్చారో
- వాటిని అంతే తేలికగా ఇప్పుడు చంద్రబాబు కొట్టేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- ఏడాదిలోనే ప్రజావ్యతిరేకతను కూటమి ప్రభుత్వం మూట కట్టుకుంది
- అందుకే బాబు మెడలు వంచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- అశేష ప్రజాదరణ ఉన్న వైఎస్ జగన్‌పై సర్కార్ ఎన్ని కుట్రలు చేసినా ప్రయోజనం ఉండదు

**అనంతపురం**

అబద్దాలను ప్రచారం చేయడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శింగనమల నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం - మిగతా3లో

## టెక్నాలజీ ద్వారా జీరో క్రైం

- రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తాం
- దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్
- అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం
- సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించాం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం
- టెక్నాలజీ లేనప్పుడే తానేంటో చూపించాం




**అమరావతి**

ఐటీలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్ అని వెల్లడించారు. అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. శుక్రవారం గుంటూరు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. జిందాల్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండింగ్ - మిగతా3లో



## పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనండి

- పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నది
- ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక



## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు

- కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది
- దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయింది

## కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదు

- గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపింది
- వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం
- విద్యుత్ చార్జీలపై మంత్రి గొట్టిపాటి క్లారిటీ



**విశాఖపట్నం**

కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని - మిగతా3లో



## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణం
- "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది
- కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది

## బాల సంరక్షణ యోజన కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం

- మిషన్ వాత్సల్య-పీఎం బాల సంరక్షణ యోజన-పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేత
- ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి.
- సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడి

**తూర్పుగోదావరి**

కొవిడ్ సమయంలో తల్లిదండ్రుల్ని కోల్పోయిన తూర్పుగోదావరి జిల్లా వాసికి కేంద్రం ఆర్థిక సాయం చేసింది. కొవ్వూరు మండలం దొమ్మేరుకు చెందిన సుమామణికి రూ.10 లక్షల చెక్కును ఏపీ భాజపా అధ్యక్షురాలు పురేందేశ్వరి అందజేశారు. మిషన్ వాత్సల్య-పీఎం బాల సంరక్షణ యోజన-పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి. మరో రూ.10 లక్షల వడ్డీ డబ్బులు - మిగతా3లో





## రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్..

- క్షమాపణ చెప్పాల్సిందే..
- 'బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు
- బీహార్‌లోని గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని సవాల్

# సంపాదకీయం


## కార్పొరేట్ విషవలయంలో విద్య, వైద్యం

కేంద్ర–, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాల విద్య –వైద్య సంస్థలను నిర్వహిస్తున్నాయి. వాటి నిర్వహణకు సరిపడా నిధులు మాత్రం కేటాయించడం లేదు. అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. భారతదేశంలో పథకాలకు కొదువ లేదు, పైసలకు కొరత లేదు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేర్లు మారుస్తున్నారు. ప్రధాన మంత్రులు, ముఖ్య మంత్రులు మారుతున్నారు. కాని ప్రజల జీవితాలు మాత్రం మారడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ సగటు భారతీయుని ప్రాథమిక హక్కులైన కూడు–, గూడు–, గుడ్డతోపాటు విద్య–, వైద్యం–, ఆరోగ్యం సమకూర్చడంలో కేంద్ర–, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశ పూరిత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తున్నాయి. సమగ్ర విద్య వైద్య– ఆరోగ్య విధానాన్ని రూపొందించడంలోను, అమలు చేయడంలోను పూర్తిగా విఫలం చెందాయి. పూర్తి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. ఓట్లు దండుకోవడంలో, సీట్లు దక్కించుకోవడంలో కనబరిచిన శ్రద్ధాసక్తులలో పది శాతం కలిగి వున్నా 'అక్షర భారత్ ఆరోగ్య భారత్' నిర్మాణం జరిగి ఉండేది. దీని పర్యవసానమే విద్య –వైద్య రంగాలలో ప్రైవేటీకరణ,– కార్పొరేటీకరణ ప్రబలంగా పెరిగి పోయింది. విద్య వైద్య రంగంలో కార్పొరేట్ విషపోకడలు మొత్తం మానవాళి మనుగడకే ప్రమాదకరంగా పరిణమించాయి. సమస్యల సాలెగూళ్ళలో చిక్కి ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలు ప్రజాదరణ కోల్పోతున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెపుతున్న ప్రభుత్వాలు విద్య– వైద్య సంస్థల్లో నేటికీ కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదు. కమిటీలు, కమిషన్లు వేస్తూ కడుపు నింపని సంక్షేమ పథకాలతో కాలయాపన చేస్తూ మీనమేషాలు లెక్కపెడుతున్నాయి. చిత్తశుద్ధి లోపించిన ప్రభుత్వాల పనితీరు ప్రజల పాలిటి శాపంగా మారింది. లక్షలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు పోషక ఆహార లోపం, రక్తహీనత, కంటి, దంత, మూత్ర సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. సమాజ మనుగడకు విద్య, –వైద్యం,– ఆరోగ్యం అతి ప్రధానమైనవి. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడం ప్రజాస్వామిక ప్రభుత్వాల ప్రధాన లక్షణం. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గొప్పలు చెప్పుకుంటున్న భారత పాలక వర్గాలు ఆచరణలో దానికి భిన్నమైన వైఖరిని కలిగి వున్నాయి. భారత దేశంలో భూస్వాములు,– పెట్టుబడిదారులు ప్రైవేట్– కార్పొరేట్ శక్తులుగా ఎదిగి పాలక వర్గాలుగా అవతరించాయి. కేంద్ర–, రాష్ట్ర ప్రభుత్వాలు పాలక వర్గ ప్రయోజనాలే ప్రథమ కర్తవ్యంగా అంతర్గత ఎజెండాను అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ అనుమతితోనే విద్య– వైద్య రంగాల్లో కార్పొరేటీకరణ విష ఫలాలనందించే వటవృక్షంగా పెరిగిపోయింది. కార్పొరేట్ యాజమాన్యాలు ప్రభుత్వ పాలక వర్గంలో కీలక భాగమై కూర్చున్నాయి. విధానాల రూపకల్పనలో, అమలులో చక్రం తిప్పుతున్నాయి. ఈ వర్గాలే సేవా రంగాలైన విద్య– వైద్య రంగాలను అత్యంత లాభసాటి వ్యాపారంగా మార్చాయి. ఈ వర్గాలే ప్రజలను కార్పొరేట్ రాజకీయాల వైపు మళ్లిస్తూ ఎన్నికల ప్రక్రియను, ప్రభుత్వాలను శాసిస్తున్నాయి. కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను, డాక్టర్లను కీలుబొమ్మల్లాగా మార్చుకున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్య– వైద్య సంస్థలమధ్య నెలకొన్న తీవ్రమైన అనారోగ్యకరమైన పోటీ కారణంగా స్వార్థం, అవినీతి అక్రమాలతో కూడిన తప్పుడు విధానాలకు పూనుకుంటున్నాయి. పారిశుధ్యం, తాగునీరు, మూత్ర శాలలు, భోజన శాలలు, వంట శాలలు, పక్కా భవనాలు, ప్రహారి నిర్మాణాలు, మురుగు కాల్వలు, ఈగలు, దోమలు, శిధిలావస్థలో వున్న భవనాలు, విద్యుత్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఫర్నీచర్, వైద్య పరికరాలు, మందులు తదితర మౌలిక వసతులు, సదుపాయాలు లేక ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలు ఆదరణ కోల్పోతున్నాయి. వీటికి తోడు అరకొర నిధుల కేటాయింపు, సిబ్బంది కొరత, పర్యవేక్షణ లోపం, అవినీతి, నిర్లక్ష్యం తదితర ప్రధాన సమస్యలు ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలను నిత్యం పట్టిపీడిస్తున్నాయి. సమస్యల వలయంలో చిక్కిన ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలు ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని కోల్పోయాయి. ఒకప్పుడు విదేశీయులు, దోపిడీ దొంగల బీభత్సంతో ప్రజలు అభద్రత భావంతో బతికేవారు. నేడు విద్య వైద్యం అందక జీవితంపై భయంతో, బెంగతో, అభద్రతా భావంతో జీవనం సాగిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏండ్లుగా పాలక వర్గాల మోసపూరిత, కుట్ర బుద్ధితో విద్య–, వైద్య–, ఆరోగ్య, ఉపాధి అవకాశాలు సామాన్య ప్రజలకు అందకుండా పోయాయి. వలసలు, అప్పులు, ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఆకలి చావులైనా, ఆత్మహత్యలైనా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలి. నేడు దేశంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలు, కుల వృత్తిదారుల ఆత్మహత్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల మూలంగానే ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థపూరిత అనాలోచిత నిర్ణయాలు–, నిర్లక్ష్యాల మూలాలే నేటి ఆత్మహత్యలకు కారణాలు. ప్రజాద్రోహులు, పెట్టుబడిదారులు, కార్పొరేట్‌శక్తులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మమేకమవుతున్నాయి. ఇది చాలా ప్రమాదకరం. ప్రజలకు ఉపకరించే ప్రభుత్వ పథకాలను, లక్ష్యాలను నిర్వీర్యం చేస్తూ తమ వర్గ ప్రయోజనాలు కాపాడుకునే ప్రయత్నంలో భాగమే ఈ శక్తుల కలయిక. భారతదేశ ప్రజలు విజయానికి, విజయం తాలూకు ఫలాలను ఆస్వాదించడానికి మధ్య ఉన్న సంధికాలంలో ఉన్నారు. ప్రజల నోటి కాడి ముద్దను దళారులు గుంజుకునేందుకు ప్రభుత్వ విధానాలే దోహదం చేస్తున్నాయి. ప్రజాద్రోహులు, –రాజకీయ దళారులు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తున్నారు. విద్య–, వైద్యం–, ఉపాధి మొదలైన మౌలిక రంగాలలో విధానాలు రూపొందించడం,– అమలుపర్చడంలో ప్రజలు మరింత చైతన్యవంతమైన పోరాట స్ఫూర్తిని కలిగియుండాలి.

విద్య వైద్య రంగాలలో కార్పొరేటీకరణ మానవజాతి మనుగడకే సమస్యగా తయారై ప్రజాజీవనానికి పెను సవాలుగా మారింది. ప్రజలందరికీ సమానమైన, నాణ్యమైన విద్య వైద్యం అందాలంటే వీటిని జాతీయాకరణ చేయడమే ఏకైక పరిష్కారం. విద్య– వైద్యం జాతీయాకరణ జరిగేంతవరకు, దోపిడీ, పీడన ఆగేంతవరకు అలుపెరగని పోరాటం చేయడమే ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం.

# రాజకీయ దురంధరుడు పాములపర్తి

సమకాలీన రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొని తదనుగుణంగా సానుకూల వాతావరణం ఏర్పరచుకుని పరిపాలన సాగించిన వాడే సమర్థుడైన నాయకుడు కాగలడు అనేది అర్థశాస్త్ర రచయిత అయిన కౌటిల్యుడిగా పేరున్న చాణక్యుని అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకొని, తదనుగుణంగా నడుచుకొని బలం, బలగం లేకున్నా, దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేయ గలిగారు పి.వి. నరసింహారావు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా, నరసింహారావు కార్యదీక్షత, దార్శనికత ద్వారా ఖ్యాతి గడించారు. "పి.వి"గా లబ్ధ ప్రతిష్టులైన ఆయన బహు భాషావేత్త, రచయిత. స్నాతకోత్తర న్యాయశాస్త్ర కోవిదులు, "అపర చాణక్యుడిగా" పేరొందారు. ఆంధ్ర ప్రదేశ్ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్మాబాయి, సీతారామారావు దంపతులకు పి.వి జన్మించారు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలు పెట్టారు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండీ పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ "వందేమాతరం" గేయాన్ని పాడారు. తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆయనను బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వవిద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుని ఇంట్లోనే ఉంటూ, 1940 నుండి 1944 వరకు ఎల్.ఎల్.బి చదివారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావుల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమం లోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నారు. 1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి, రాష్ట్ర మంత్రిగా, ముఖ్య మంత్రిగా కేంద్ర మంత్రిగా, చివరకు ప్రధానిగా తన మేధాశక్తితో, క్రమానుగతంగా ఉన్నత పదవులను, కైవసం చేసుకున్న రాజనీతిజ్ఞులు ఆయన. కాంగ్రెస్ హయాంలో, పూర్తి సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని, తన చాకచక్యంతో చాణక్యనీతితో, పూర్తి కాలం నడిపించిన మేధావి. 1957 లో మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, వరుసగా నాలుగు సార్లు గెలిచారు. 1962 లో మొదటిసారి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొంది, 62 నుండి 64 వరకు న్యాయ సమాచార మంత్రిగా, 64 నుండి 67 వరకు దేవాదాయ, న్యాయబీ 67 లో వైద్య ఆరోగ్య 68 నుండి 71 వరకు న్యాయ, సమాచార శాఖలను నిర్వహించారు. 77లో లోకసభకు ఎన్నికైనారు. జనవరి 1980 – జూలై 1984 కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రిబీ జూలై 1984 – డిసెంబర్ 1984 కంద్ర హెూం శాఖమంత్రిబీ నవంబరు 1984 – ఫిబ్రవరి 1985 భారత ప్రణాళికా శాఖ మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జనవరి 1985 – సెప్టెంబరు 1985 కేంద్ర రక్షణ శాఖమంత్రి, సెప్టెంబరు 1985 – జూన్, 1988 కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిబీ జూలై 1986 – ఫిబ్రవరి 1988 కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖమంత్రిబీ జూన్ 1988 – డిసెంబర్ 1989 వి దే శ



వ్యవహారాల శాఖ మంత్రిబీ 1991 మే 29 – 1996 కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగాబీ జూన్ 1991 1996 మే 10 వరకు ప్రధానమంత్రిగా పని చేశారు. 71 సెప్టెంబర్ నుండి 73 జనవరి వరకు ముఖ్యమంత్రిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. సీఎం పీఠం అధిష్టించగానే అసమ్మతి. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ – హైదరాబాదుల మధ్య తిరిగేందుకే ఆయనకు సమయం సరిపోయింది. పట్టణ భూ గరిష్ట చట్టాన్ని తెచ్చింది ఆయనే. ఆ తర్వాత ఆయన కార్యక్షేత్రం ఢిల్లీకి మారింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మొదటిసారి హనుమకొండ నుండి లోకసభకు ఎన్నికైనారు. నంద్యాల ద్వారా ఉప ఎన్నికలలో, టిడిపి పోటీ లేకుండా ఐదు లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొంది, గిన్నిస్ రికార్డు సృష్టించి, పదవ లోకసభలో అడుగిడి, పలు శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. రాజీవ్ హత్య కారణంగా 1991 లో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండానే, దేశ 10వ ప్రధాన మంత్రి పదవి చేపట్టారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి కుంటుతున్న వ్యవస్థను, తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకుని, "భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా" పేరొందిన మేధావి.

ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం చేపట్టిన సంస్కరణలు, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక శాస్త్రవేత్త గా ఉన్న మన్మోహన్ సింగ్ ను, ప్రత్యేకించి పిలిచి, దేశ ఆర్థిక మంత్రిని చేయడం ఆయనకే చెల్లింది. దేశాన్ని బంగారం తాకట్టు పెట్టాల్సిన స్థితి నుండి, సూపర్ పవర్ గా తేర్చి దిద్దడానికి పునాది వేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా మార్కెట్ సరళీకరణ ఆర్థిక విధానాన్ని రూపొందించారు. సంస్కరణల 1992 లో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కంప్యూటర్ ఆధారిత వ్యాపార పద్ధతిని ప్రారంభించారు. పంజాబ్ తీవ్రవాదాన్ని అణచి వేసింది ఆయన ప్రభుత్వమే. కాశ్మీర్ తీవ్రవాదులు ప్రముఖులను అపహరించినప్పుడు, వారి డిమాండ్లను లెక్క పెట్టక బందీలను విడిపించిన ఘనత ఆయనదే.

ఇజ్రాయెల్ తో దౌత్య సంబంధాలు, తీవ్రవాదానికి పాకిస్థాన్ ఇస్తున్న ప్రోత్సాహాన్ని బయటపెట్టి, ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండడం, పివి ప్రభుత్వం సాధించిన విజయమే. 1998లో వాజపేయి ప్రభుత్వం జరిపిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలు పెట్టింది పీవీ ప్రభుత్వమే. ఆయన కాలంలోనే బాంబు తయారయింది. ఈ విషయాన్ని స్వయంగా వాజపేయే ప్రకటించారు. రాష్ట్ర విద్యా మంత్రిగా రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థ, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా నవోదయ విద్యాలయాలకు రూపకర్త అయినారు. 1973లో సీఎంగా భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి, పట్టణ పరిమితి చట్టాన్ని అమలు చేసిందీ పి.వి.నే. ప్రధానిగా ఆయన హయాంలో 1992 డిసెంబర్ 6 న అయోధ్యలో బాబరీ మసీదును కూలగొట్టిన సంఘటనలో పీవి వైఖరి వివాదాస్పదమైంది. ప్రధానిగా ఐదేళ్ళ పదవీకాలంలో అనేక అవినీతి ఆరోపణలను పివి ఎదుర్కొన్నారు. చివరి కేసులన్నీ వీగిపోయాయి. బహుభాషా పండితులు, 17 భాషలలో అలవోకగా మాట్లాడ గలిగిన మేధావి. 1940 లో తన సోదరులతో కలిసి కాకతీయ పత్రికలో ఎన్నో వ్యాసాలు రాశారు. 1948 నుండి 51 వరకు కాకతీయ పత్రిక "సంపాదకునిగా" పని చేశారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విరచిత వేయి పడగలను, "సహస్ర ఫణ్" పేరుతో, హిందీ అనువాదం చేసి జ్ఞానపీఠ అవార్డు పొందారు. 1968–74 మధ్య తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ గా ఉన్నారు. ఆయన రచనల్లో ప్రఖ్యాతి చెందినది "ఇన్‌సైడర్" అనే ఆత్మకథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాద మయింది. 1983 లో స్పానిష్ భాషలో ప్రసంగించి, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో, క్యూబా అధ్యక్షులు ఫిడేల్ ను అబ్బుర పరిచిన గొప్పతనం ఆయనది. నిరాడంబరుడు, తన పిల్లలను సైతం ప్రధాని కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయతీ పరులు. చివరిదశలో కోర్టుల చుట్టూ తిరగడానికి సొంత ఆస్తులను అమ్ముకున్న వ్యక్తి.

నిజాం వ్యతిరేక పోరాట యుద్ధ తంత్ర నిపుణునిగా చివరకు స్వతంత్ర్య సముపార్జన దినం నాడు, 1947 ఆగస్టు 15 న కూడా అటవీ క్షేత్రంలో పోరాట క్రమంలోనే ఉన్న పోరాట యోధుడు. 2004 డిసెంబర్ 23 న తుది శ్వాస వదిలా రాయన. పి.వి. స్మృత్యర్థం హైదరాబాదులో భారత దేశంలోనే అతిపెద్ద ఫ్లై ఓవర్ కు పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే అని పేరుపెట్టారు. శంషాబాద్ విమానాశ్రయం ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకొని దీనిని నిర్మించి,19.10.2009 న ప్రారంభించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

పివికి భారత రత్న అవార్డు ఇవ్వాలని సీఎం కేసిఆర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తునే ఉన్నారు. శత జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించాలని కేసిఆర్ నిర్ణయించి, సీనియర్ నేత కేశవరావు అధ్యక్షతన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, అనురించడం ద్వారా కేసిఆర్, తెలుగు జాతి మహోన్నత వ్యక్తికి తగిన గౌరవం ఇవ్వడం ముదావహం.

# భాషలకు వారధిగా ఇంగ్లీషు

ఇంగ్లీష్ భాష ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన, విస్తృతంగా మాట్లాడే భాషలలో ఒకటి. ఇది కేవలం ఒక భాష కాదు, సాంస్కృతిక, ఆర్థిక, విద్య, సాంకేతిక రంగాలలో వంతెనగా పని చేస్తుంది. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇంగ్లీష్ మాట్లాడే వారిని అవమానకరంగా వ్యాఖ్యానించారు. ఇంగ్లీష్ భాష ప్రపంచంలోని వివిధ దేశాలు, సంస్కృతుల మధ్య సంభాషణకు సాధనంగా ఉంది. భారతదేశం వంటి బహుభాషా దేశంలో, హిందీ, తెలుగు, తమిళం వంటి భాషలతోపాటు ఇంగ్లీష్ ఒక సామాన్య భాషగా పనిచేస్తుంది. ఉదాహరణకు, ఒక తెలుగు వ్యక్తి, ఒక బెంగాలీ వ్యక్తితో ఇంగ్లీష్‌లో సులభంగా మాట్లాడగలడు. అంతర్జాతీయ సమావేశాలు, వాణిజ్య ఒప్పందాలు, దౌత్యసంబంధాలలో ఇంగ్లీష్ ఒక కీలక భాషగా ఉంది. ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలలో ఇంగ్లీష్ అధికారిక భాషగా ఉపయోగించబడుతుంది. ఇంగ్లీష్ భాష విద్య, ఉద్యోగ రంగాలలో అపారమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సాంకేతిక కంపెనీలు ఇంగ్లీష్‌ను ప్రధాన భాషగా ఉపయోగిస్తాయి. భారతదేశంలోని ఐఐటి, ఐఐఎం వంటి సంస్థలలో ఇంగ్లీష్‌లోనే బోధన జరుగుతుంది. ఉదాహరణకు, ఒక గ్రామీణ యువకుడు ఇంగ్లీష్ నేర్చుకొని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా అమెరికాలో ఉద్యోగం సంపాదించవచ్చు. ఇంగ్లీష్ లేకపోతే అతని అవకాశాలు పరిమితమవుతాయి. ఇంగ్లీష్ ఇంటర్నెట్, సాంకేతికత రంగాలలో ఆధిపత్య భాష. వికీపీడియా, యూట్యూబ్, గూగుల్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో అత్యధిక సమాచారం ఇంగ్లీష్‌లో ఉంటుంది. భారతీయ విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల ఆన్‌లైన్ కోర్సులు, కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో ముందుకు వెళ్తున్నారు. ఉదాహరణకు, పైథాన్, జావా వంటి ప్రోగ్రామింగ్ భాషల డాక్యుమెంటేషన్ ఇంగ్లీష్‌లోనే ఉంటుంది. ఇంగ్లీష్ తెలియకపోతే, ఈ రంగాలలో రాణించడం కష్టం. ఇంగ్లీష్ భాష ద్వారా ప్రపంచ సాహిత్యం, సినిమాలు, సంగీతం భారతీయులకు అందుబాటులోకి వచ్చాయి. షేక్స్‌పియర్, జెకె రౌలింగ్ వంటి రచయితల రచనలు, హాలీవుడ్ సినిమాలు ఇంగ్లీష్‌లోనే ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందాయి. అదే విధంగా, భారతీయ రచయితలు అరుంధతీ రాయ్, సల్మాన్ రుష్దీ ఇంగ్లీష్‌లో రాసిన నవలలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఇంగ్లీష్ లేకపోతే, ఈ సాంస్కృతిక వినిమయం సాధ్యపడేది కాదు. భారత దేశంలో ఇంగ్లీష్ ఒక అధికారిక భాషగా, న్యాయ వ్యవస్థ, పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తుంది. సుప్రీం కోర్టు, పార్లమెంటు చర్చలలో ఇంగ్లీష్ వాడబడుతున్నది. ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో చదివిన విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగాలలో ముందుకు వెళు తున్నారు. ఉదాహరణకు, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలలో ఐటి రంగంలో ఇంగ్లీష్ తప్పనిసరి. ఇంగ్లీష్ మాట్లాడగలిగే వ్యక్తులు సమాజంలో గౌరవం, ఆత్మవిశ్వాసం పొందుతారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల గ్రామీణ యువతకు నగరాలలో, అంతర్జాతీయ స్థాయిలో సమానంగా పోటీపడే అవకాశం లభిస్తుంది. ఉదాహరణకు, ఒక రైతు కుమారుడు ఇంగ్లీష్ నేర్చుకొని బిపిఓ ఉద్యోగంలో చేరి తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవచ్చు. చివరిగా%ొ% ఇంగ్లీష్ భాషను అవమానించడం కంటే, దాని ప్రాముఖ్యతను గుర్తించి, భారతీయ భాషలతో సమన్వయం చేస్తూ ప్రోత్సహించాలి. ఇంగ్లీష్ ఒక భాష కాదు, అది జ్ఞానం, అనేక అవకాశాలు ఇచ్చే జ్ఞాన భాండాగారం, ప్రపంచ సమైక్యతకు ద్వారం. హిందీ, తెలుగు, సంస్కృతం వంటి భాషలతో పాటు ఇంగ్లీష్‌ను కూడా నేర్చుకోవడం ద్వారా భారతీయ యువత ప్రపంచ స్థాయిలో రాణించగలరు. అమిత్ షా ఈ భాష గొప్పతనాన్ని అర్థం చేసుకొని, అన్ని భాషలను సమానంగా గౌరవించే విధంగా మాట్లాడాలని కోరుతున్నాం. నిజానికి భాష అవసరం భావ వ్యక్తీకరణకు తోడ్పడేదే. ఒక్కొక్క సారి మౌనం కూడా భాషే. మన మనోభావాలను (ఫీలింగ్స్)ను వ్యక్తం చేస్తుంది. అన్ని భాషలూ గొప్పవే. ఇందులో ఎక్కువ, తక్కువ అనే అభిప్రాయాలు అవసరం లేదు. లిపి లేని భాషలు కూడా వేల సంఖ్యలో భావం పంచుకోవటానికి ఉపయోగపడుతున్నాయి. ఏదిఏమైనా మన 'అమ్మ' భాష, మనం పెరిగిన పరిసరాల్లో వినిపించిన భాష, పాటశాలలో నేర్చుకున్న భాషలు మన విజ్ఞాన పరిధిలను విస్తరింపచేసేవే. ప్రతి భాషకు తనదైన ఒక ప్రత్యేక ఉంటుంది. ప్రతి భాషలో పదాలలో స్పష్టమైన ఉచ్ఛారణ ఆ భాషకు ప్రాణం. భాషలో ప్రాంతీయ 'యాస' ఆ భాషకు ఆభరణం. ఏ భాష 'యాస' ఆ భాషకు సహజ 'సౌందర్యాన్ని', 'సొగసును' ఆవిష్కరిస్తుంది. ఒక భాషలోని భావాలు సాహిత్యం ద్వారా వ్యక్తం అవుతుంది. ఈసారి సాహిత్యం ఇతర భాషల్లోకి అనువాదం చేయబడితే కొంత మేరకు 'ఒరిజినాల్టీ' తగ్గినప్పటికీ ఆ భాషలో భావాలు ఇతరులకు తెలియవస్తుంది. ఏ భాష అయినా సరే రాణించాలీ అంటే భాషకు ధారణ, గౌరవం లభించాలి. ఆ భాషకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉండాలి. రాజ్యం ఆదరణ ఎంత ఉంటే అంతగా ఆ భాష రాణిస్తుంది. మనకు ఎన్ని భాషలు తెలిస్తే అంతగా మన జ్ఞాన పరిధి, అంతగా నలుదిశలా వ్యాపిస్తుంది. అన్ని భాషలను మన రాగద్వేషాలకు అతీతంగా ప్రేమించగలగాలి. అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఏ భాషను తక్కువ చేసి చూడరాదు. మనకు ఫలానా భాష రానంత మాత్రాన ఆ భాష వ్యర్థ కాదు. ఏ భాష గొప్పతనం దానిదే.

# 2027 నాటికి పునర్విభజన జరిగేనా?

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో నియోజకవర్గాల పునర్విభజన ఒక ముఖ్యమైన వ్యవస్థాపక ప్రక్రియ. ఇది జనాభా ప్రాతిపదికన ప్రజలకు సముచితమైన ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు అవసరమవుతుంది. దేశంలోని పార్లమెంటు మరియు శాసనసభ నియోజకవర్గాల భౌగోళిక విభజనను, పరిమాణాన్ని సమయానుకూలంగా పునర్నిర్వచించడమే ఈ ప్రక్రియ యొక్క లక్ష్యం. రాజ్యాంగంలోని అధికరణ 82 మరియు 170 ప్రకారం, ఇది సవరణల ద్వారా అమలవుతుంది. చివరిసారిగా 2002లో పునర్విభజన జరిగి, 2008లో అమలులోకి వచ్చింది. కానీ రాజ్యాంగ 84వ సవరణ (2002) ప్రకారం, తదుపరి పునర్విభజనను 2026 వరకు నిలిపివేశారు. అంటే, 2026 తర్వాత జరగనున్న జనాభా గణన ఆధారంగా కొత్త డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, 2027 నాటికి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన జరగవచ్చని అంచనా. ఈ నేపథ్యంలో తెలంగాణలో శాసనసభ స్థానాలు 119 నుండి 153కి పెరగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అంశంపై 2014లో వెలువడిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 26వ విభాగంలో స్పష్టంగా ప్రస్తావించ బడింది. అయితే, 2026లోని రాజ్యాంగ పరిమితి పూర్తయ్యే దాకా కేంద్ర ప్రభుత్వం ఈ పెంపును ఆమోదించ లేని స్థితి ఏర్పడింది. ఇక, 2027 పునర్విభజన అనంతరం దీనికి చట్టబద్ధంగా మార్గం సిద్ధమవుతుంది. తెలంగాణలో 2023 జనాభా అంచనాల ప్రకారం రాష్ట్ర మొత్తం జనాభా దాదాపు 4 కోట్ల 35 లక్షలు. ఈలోపు హైదరాబాద్ మెట్రో ప్రాంత జనాభానే దాదాపు 1.1 కోట్లు తో ఉంది. శాసనసభ స్థాయిలో చూస్తే, ప్రస్తుతం ఉన్న 119 నియోజకవర్గాల సగటు జనాభా దాదాపు 3.65 లక్షలు. కానీ కొన్ని పట్టణ నియోజకవర్గాల్లో ఇది 5 లక్షలు దాటిన సందర్భాలున్నాయి, అటు పల్లెలోని నియోజక వర్గాల్లో మాత్రం 2 లక్షలకు లోపే ఉన్న ఉదాహరణలు ఉన్నాయి. ఈ అసమానతలను సరిదిద్దేందుకు, జనాభా సమానమైన నియోజక వర్గాలు ఏర్పరచడం అత్యవసరమవుతుంది. నియోజక వర్గాల సంఖ్యను 119 నుండి 153కి పెంచితే, ప్రతి నియోజకవర్గానికి సగటు జనాభా 2.85 లక్షల పరిధిలో ఉంటుంది. ఇది ప్రజలకు ప్రాతినిధ్యాన్ని మరింత సమీపంగా చేస్తుంది. పైగా ప్రస్తుతం రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా, కొన్ని జిల్లాల్లో మూడు నియోజక వర్గాలే ఉండగా, ఇతర జిల్లాల్లో ఏడు వరకు ఉన్నాయి. 153 నియోజక వర్గాలు ఏర్పడితే, జిల్లాల వారీగా నియోజకవర్గ పంపిణీ తారతమ్యం తగ్గే అవకాశముంది. పునర్విభజన తర్వాత కొత్త నియోజక వర్గాలు ఏర్పడే అవకాశమున్న ప్రాంతాలు – మేడ్చల్, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, నిర్మల్, జనగామ, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట మొదలైనవి. అలాగే జడ్చర్ల, కందుకూర్, బూదన్ పోచంపల్లి, భువనగిరి, మిర్యాలగూడ, సిద్దిపేట, వంటి అభివృద్ధి చెందిన పట్టణాలు కొత్త నియోజక వర్గాలుగా మారే అవకాశముంది. పునర్విభజన వల్ల కలిగే లాభాలు అనేకం. ప్రథమంగా ప్రజలకు దగ్గరగా ఉండే ప్రజా ప్రతినిధులను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ పాలన మరింత సమర్థవంతంగా మారుతుంది. ప్రజా అవసరాలు, అభివృద్ధి ప్రాధాన్యతలు త్వరగా ప్రభుత్వానికి చేరతాయి. వెనుకబడిన ప్రాంతాల సమస్యలు కూడా శాసనసభలో ప్రాధాన్యతతో చర్చకు వస్తాయి. పట్టణాలలోని వృద్ధి చెందిన మున్సిపాలిటీలకు ప్రత్యేక నియోజకవర్గ ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇది మౌలిక సదుపాయాల విస్తరణకు తోడ్పడుతుంది. అయితే సవాళ్లు కూడా తక్కువగా లేవు. శాసనసభ స్థానాల పెంపుతో ప్రతినిధుల ఖర్చులు, సిబ్బంది, కార్యాలయ నిర్వహణ మొదలైనవి ప్రభుత్వంపై ఆర్థిక భారం కలిగిస్తాయి. అంతేగాక, కొత్త నియోజక వర్గాల సరిహద్దులు నిర్ణయించేటప్పుడు సామాజిక, భౌగోళిక, రాజకీయ కోణాలు పరస్పరంగా పోటీ పడే అవకాశం ఉంటుంది. దీనివల్ల కొన్నిచోట్ల ప్రజల నిరసనలు, సంఘర్షణలు తలెత్తే ప్రమాదం కూడా ఉంటుంది. రాజకీయంగా చూస్తే, స్థానాల పెంపుతో స్థానిక నేతల మధ్య పోటీ పెరగడం వల్ల పార్టీల అంతర్గత సమీకరణాలు మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా జరగాలి. కమిషన్ అందుబాటులో ఉన్న తాజా భౌగోళిక, జనాభా గణాంకాలను పరిగణనలోకి తీసుకుని ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా నియోజక వర్గాలను పునర్విభజించాలి. రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, ప్రజలు ఈ ప్రక్రియను అంగీకరించి, భాగస్వామ్యం వహించాలి. 2027లో జరగబోయే ఈ పునర్విభజన తెలంగాణ రాజకీయ భవిష్యత్తుకు, పాలనా స్వరూపానికి గణనీయమైన మలుపును ఇస్తుంది. 153 శాసనసభ స్థానాలవైపు జరిగే మార్పు ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు మార్గం వేయ గలదు. ఇది తగిన సమయంలో, సమగ్రంగా, నిబద్ధతతో జరిగితే, తెలంగాణ ప్రజలకు ఇది మెరుగైన పాలనా వ్యవస్థకు నాంది అవుతుంది. ఈ పునర్విభజన ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రాధాన్యతను కల్పిస్తూ – గ్రామీణ, పట్టణ, వలస జనాభా ప్రాంతాలకు సమపాళ్లలో ప్రతినిధ్యం ఇచ్చే విధంగా సాగాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్య లక్ష్యాన్ని సాధించిన ఫలితం రావచ్చు.

# పాస్టర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీ బీజేపీ ఫ్లోర్ లీడర్ మడవేణి నరేష్



కోరుట్ల జూన్ 27 (వుదయం ప్రతినిధి) ఇటీవల ఓ పాస్టర్ బజారు మహిళలే మల్లె పువ్వులు పెట్టుకుంటారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం చేశారు మహిళలను అవమానపరిచేలా మత ప్రబోధకులు మాట్లాడటం సిగ్గుచేటన్నారు దీనిపై తెలుగు రాష్ట్రాల మహిళలు ఫిర్యాదు చేయడం గర్వించదగ్గ విషమయన్నారు ఇలాంటి వ్యాఖ్యలను చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు మతాన్ని అడ్డుపెట్టుకుని మహిళలను అవమానిస్తే సహించమని తెలిపారు

# రుద్రాక్షపల్లిలో దర్తి ఆబా జన్ భగీధరి అభియాన్ పథకంపై అవగాహన



సత్తుపల్లి జూన్ 27 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన ధర్తి ఆబా జన్ భగీధరి అభియాన్ పథకాన్ని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఏ సి ఎల్ బి అధికారి శ్రీజ కోరారు. ఈనెల 19న మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీజ మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసించే గిరిజన కుటుంబాల సౌకర్యార్థం ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈపథకం ద్వారా గిరిజనులకు సంబంధించి 20 పథకాలు ఉన్నాయని ఆధార్ కార్డ్ ఆయుష్మాన్, ఆరోగ్యశ్రీ రేషన్ కార్డులు తదితర పథకాలు అందకపోవుతే గిరిజనుల ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి వారికి ఆయా శాఖల ద్వారా పథకాలు అందేటట్లు చేయాలని కోరారు. ఈనెల 19 నుండి 26 వరకు రుద్రాక్ష పల్లి గ్రామపంచాయతీ లోని ఆరు ఆవాస గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఈ పథకం గురించి గిరిజనులకు అవగాహన కల్పించారు. ఎస్టీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, సత్తుపల్లి ఎంపీడీవో నాగేశ్వరరావు,గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి ఏడిబి ఎస్బిఐ బ్యాంక్ అధికారులు ఎస్టీ వెల్ఫేర్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట.

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనను తిలకించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) పరకాల గీసుగొండ మండలం నంద నాయక్ తండా గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ఇంటి వద్ద నుండి ప్రత్యక్ష సేవలు నేరుగా అందించేందుకు ప్రభుత్వ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శను తిలకించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గిరిజనులకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించుటకు జూన్ 15 నుండి 30 వరకు గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్, రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాలలో జూన్ 15 నుండి జూన్ 30వ తేదీ వరకు క్యాంప్ ఏర్పాటు చేసారని అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని అన్నారు.డ్రగ్స్ వాడకాన్ని యువత తీసుకోవడం ప్రమాదకరం అని ఇది భవిష్యత్తును నాశనం చేస్తుంది అన్నారు. మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు నేరాలకు దారి తీస్తాయి అని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు యువతకు మార్గనిర్దేశం చేయాలి అని అన్నారు. స్కూళ్లు కళాశాలల్లో డ్రగ్స్ వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే విధంగా తల్లిదండ్రులు గ్రామ ప్రజలు కృషి చేయాలన్నారు.వరంగల్ గారి ఆధ్వర్యంలో కంది మినీ కిట్స్ ఎల్ ర్ జి 52 రకము ఒక్కొక్కటి నాలుగు కిలోల చొప్పున ఎంపిక చేసిన రైతులకు జాతీయ ఆహార భద్రత మరియు న్యూట్రిషన్ మిషన్ స్కీం క్రింద సరఫరా చేశారు.

# ప్రజలకు నష్టం కలిగించే రోడ్డు నిర్మాణాన్ని ఆపండి...

## : కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, జూన్ 27,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామ ప్రజలు లక్ష్మి గంగా ఎనక్లేవ్ సంక్షేమ సంఘ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం132 డివిజన్ లోని వెన్నెలగడ్డ లోని సెంట్ ఆంథోని స్కూల్ నుండి వెన్న చెరువు కట్ట, జీడిమెట్ల గ్రామం మీదుగా లక్ష్మీ గంగా ఎనక్లేవ్ వరకు నూతనంగా 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని జిహెచ్ఎంసి ఇచ్చిన నోటీసుల ప్రకారము ఆ రోడ్డు నిర్మాణం జరిగినచో అనేక ఆస్తి నష్టమై ఎంతోమంది ఇల్లు కూల్చవలసి వస్తుందని, ఇది ప్రజలకు చాలా ఇబ్బందులు కలిగించే అంశం కాబట్టి అట్టి నూతనంగా జిహెచ్ఎంసి వాళ్లు ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా రోడ్డును రద్దు చేయగలరని మనవి చేస్తు వినతి పత్రము అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కౌశిక్, ఆర్గనిసింగ్ సెక్రటరీ రమణ రెడ్డి, రాఘవేందర్ రావు, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రికి నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



మధిర జూన్ 27 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ మధిర పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకలుగా మార్చడం కోసం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,
విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గత ప్రభుత్వంలో అసెంబ్లీలో మధిర హాస్పిటల్ గురించి ప్రస్తావించి వంద పడకల హాస్పిటల్గా మార్చాలని పట్టుబట్టి 34 కోట్ల రూపాయల నిధులతో వంద పడకల ఆసుపత్రి నిర్మించడం జరిగింది కానీ నిధులు సరిపోక అసంపూర్తిగా మిగిలిపోయిన 100 పడకల హాస్పిటల్ లో మౌలిక వసతుల కోసం అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలు కోసం ఈరోజు నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినారు. వెంటనే మదిర పట్టణం లోని వంద పడకల హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది, మౌలిక వసతులు ఏర్పాటు కోసం ఈ నిధులతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టనున్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యా, వైద్యం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా మధిర వంద పడకల హాస్పిటల్ కోసం నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్కకి మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మ కంటి హరిబాబు, నిడమనూరు వంశీకృష్ణ, ఆధురి శీను, ఎండి రహీం, ఓబుల్ లక్ష్మారెడ్డి, బొల్లెపోగు సత్యానందం తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన

-మామిళ్ళ. శ్రీనివాసరావు





ధర్మపురి జూన్ 27(వుదయం విలేకరి):ధర్మపురి నూతన మున్సిపల్ కమిషనర్ గా హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహించిన మామిళ్ళ. శ్రీనివాసరావు శుక్రవారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయానికి కమిషనర్ గా బదిలీ పై రాగా ముందుగా శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారిని ప్రధాన అనుబంధ ఆలయాల్లో స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం పక్షాన ఈఓ సంకటా ల.శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్ర ప్రసాదం అందజేయగా, అర్చకులు ఆశీర్వదించారు.వారి వెంట మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ ఉన్నారు.మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణధర్మపురి నూతన మున్సిపల్ కమిషనర్ గా శ్రీనివాసరావు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహించిన రాజశేఖర్ లక్షెట్టిపేట కు బదిలీ పై వెళ్లగా నూతన కమీషనర్ గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రాచీన పుణ్యక్షేత్రం లో విధులు నిర్వహించడం ఆనందంగా ఉందని, పారిశుద్ధ్య నిర్వహణ లో ,ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.

# ప్రభుత్వ విప్ కు శుభాకాంక్షలు తెలిపిన శీలం శ్రీనివాస్



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్ యాదవ్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ డిప్యూటీ స్పీకర్ పదవి కేటాయించిన విషయం తెలిసిందే.దీంతో శీలం శ్రీనివాస్ శుక్రవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది ముందస్తు అరెస్టు

కరీంనగర్, జూన్ 28(వుదయం ప్రతినిధి): గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందిని శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కమిషనరేట్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో జూలపల్లి మండలంలో పంచాయతీ కార్మికులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టులను పంచాయతీ కార్మికులు ఖండించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలి

## రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 27(వుదయం ప్రతినిధి) దశలవారీగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ ను ఆయన రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు.నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల ఎంపికకు సంబంధించి అధికారులు నాయకులు బీద ప్రజలతోపాటు ప్రభుత్వం ఇబ్బంది పడే విధంగా వ్యవహరించకుండా పారదర్శకంగా వ్యవహరించాలని గతంలో వాహనం ఉండి ప్రస్తుతం లేని వారిని వాహనం ఉన్నట్లుగా పరిగణించకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. దశలవారీగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా అందిస్తామని రాబోయే మూడు సంవత్సరాల కాలంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు దానిలో భాగంగా మంథని నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని అన్నారు గత ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇవ్వడంలో విఫలమైందని అన్నారు

# చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మహేశ్వరి

జనగామ, జూన్ 28(వుదయం ప్రతినిధి): జనగామ జిల్లా చాకలి ఎస్సీ సాధన సమితి మహిళా అధ్యక్షురాలిగా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లికి చెందిన మహేశ్వరిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీలక్ష్మి శుక్రవారం తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు కల్పించిన శ్రీలక్ష్మికి మహేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. చాకలి కులస్తులను ఎస్సీలో కలిపే వరకు సాధన సమితితో కలిసి పోరాటం చేస్తానని మహేశ్వరి తెలిపారు.

# యాంటీ డ్రగ్స్ వారోత్సవాల్లో మంత్రి, ఎమ్మెల్యే

ఆదిలాబాద్, జూన్ 28(వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటి డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ముందుగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి,
5కే రన్ లో పాల్గొన్నారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, విజేతలకు సైకిళ్లు, విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.

# డ్రగ్స్ తో భవిష్యత్తు ప్రశ్నార్థకం

నిర్మల్, జూన్ 28(వుదయం ప్రతినిధి): డ్రగ్స్ సేవించి జీవితాన్ని ప్రశ్నార్థకంగా మార్చుకోవద్దని జన్నారం మండల ఏఎస్ఐ ముత్యం సూచించారు. ఎస్సై అనూష ఆదేశాల మేరకు శుక్రవారం జన్నారంలోని ధర్మారం చౌరస్తా వద్ద ప్రజలకు పోలీసులు డ్రగ్స్ తో వచ్చే నష్టాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ ను సేవిస్తే శారీరక, మానసిక బాధలు వస్తాయని దీంతో నష్టం తప్పదన్నారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు చంద్రమౌళి, వెంకటేష్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగుతున్న శాకాంబరి నవరాత్రి ఉత్సవాలు

వర్ధన్నపేట, జూన్ 27(ఎ.ఎం.ఎస్): వరంగల్ లో భద్రకాళి అమ్మవారి శాకంబరి నవరాత్రి మహోత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం కపాలినీ క్రమం, సాయంత్రం భగమాలినీ క్రమం అలంకరణలో భక్తులకు భద్రకాళి అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. అందులో భాగంగా నేడు శుక్రవారం కావడంతో భద్రకాళి అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిట లాడుతోంది.

# ఘనంగా గంగయ్య, గణితల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక.

## హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్ ఎల్ ఏ కాందాల్ల. ఉపేందర్ రెడ్డి. కాకర్వాయి గ్రామ కాంగ్రెస్ నాయకులు కటుకూరి. శ్రీనివాసరెడ్డి



పాలేరు తిరుమలాయపాలెం మండలం.జూన్ 28(వుదయం ప్రతినిధి): తిరుమలయ్యపాలెంమండలం లోని కాకర్వాయి గ్రామంలో గుండాల. గంగయ్య గణిత ల కుమార్తెల మరియు కుమారుడు యొక్క నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవము కాకర్వాయి గ్రామంలో ఘనంగా నిర్వహిచారి అట్టి కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా పాలేరు మాజీ శాసన సభ్యులు ఉపేందర్ రెడ్డి , దేవేందర్ రెడ్డి , కొప్పుల మధు, కాకరకాయ మాజీ సర్పంచ్ మౌనిక శ్రీనివాస్ , గుంటి ప్రసాద్ అన్నం లింగారెడ్డి , గూడూరు శ్రీనివాస్, కుదుర్ల మధు , ధర్మపురి దుర్గయ్య , కొత్త , సురిగి మధు , ఎస్కే ఆసిఫ్ గుండెబోయిన వీరయ్య , సుధాకర్ కొత్తపెల్లి , గోపాల్ అదేవిధంగా ఆగ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కటుకూరి . శ్రీనివాసరెడ్డి., మాజీ వైస్ ఎమ్ పీ పీ వంశీ మోరపాక నాగయ్య, మధు తదితరులు ఇట్టి కార్యక్రమంనకు పాల్గొని ఆ చిన్నారులను ఆశీర్వదించారు.

# అందరి సహకారంతో పట్టణ అభివృద్ధి

ముథోల్, జూన్ 28(వుదయం ప్రతినిధి): అందరి సహకారంతో లక్షెట్టిపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని నూతన మున్సిపల్ కమిషనర్ కే. సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్యనికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు సకాలంలో అన్ని రకాల పన్నులు చెల్లించాలని ఆయన కోరారు. కాగా నూతన కమిషనర్ కు కార్యాలయ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# బోనాల ఉత్సవాలకు రావాల్సిందిగా మంత్రి పొన్నం కు ఆహ్వానం

హుస్నాబాద్, జూన్ 28(వుదయం ప్రతినిధి): శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు రావాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానం అందించారు. శుక్రవారం హైద్రాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ని దేవాదాయ శాఖ అధికారులు మరియు ఆలయ కమిటీ అధికారులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రసాదం అందజేశారు.

# సకాలంలో ఇందిరమ్మ ఇళ్ల పూర్తికి చర్యలు

బోథ్, జూన్ 28(వుదయం ప్రతినిధి): జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో సకాలంలో ఇందిరమ్మ ఇళ్లను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని మండల ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలానికి మొత్తం 758 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో 335 ఇళ్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసిన కొత్తపేటకు 126 ఇళ్లు మంజూరు, కాగా 98 ఇళ్లకు భూమి పూజ చేశారన్నారు. ఆ ఇళ్లను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# గ్రామాల్లో డ్రైడేను మరిచిన అధికారులు..

## అనారోగ్యంతో ప్రజలు

గజ్వేల్, జూన్ 28(వుదయం ప్రతినిధి): మిరుదొడ్డి మండలంలో ఎక్కడ చూసినా మురికి కాలువలు ఎక్కడికక్కడే నిండిపోయాయి. ప్రజలు అనారోగ్య బారిన పడుతున్న మురికి కాలువలను తొలగించని స్థితి నెలకొన్నది. మిరుదొడ్డి మండల కేంద్రంతో పాటు లింగుపల్లి, చెప్యాల, అలవాల మల్లుపల్లి, లక్ష్మీ నగర్, కొండాపూర్, తో పాటు పలు గ్రామాల్లో మురికి కాలువలు నీరు నిలువ ఉండడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు తెలిపితే మాకు నిధులు వచ్చాక చేస్తామని ఆరోపణ చేస్తున్నారు.

# గ్రామపంచాయతీ కరోబార్ బిల్ కలెక్టర్ డ్రైవర్లను, సిబ్బందిని ముందస్తు అరెస్టు చేసిన.

**-పర్వతగిరి స్టేషన్ పోలీసులు.**



పర్వతగిరి జూన్ 27 ( వృదయం ప్రతినిధి ): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని కారోబార్, బిల్ కలెక్టర్లను, ట్రాక్టర్ డ్రైవర్లని ,ఎలక్ట్రిషన్లని పంప్ ఆపరేటర్లని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఎంపీడబ్ల్ విధానాన్ని రద్దు చేయాలని శుక్రవారం చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు మా ధర్నాలో పాల్గొనకుండా మా యొక్క ఉద్యోగ భద్రత , గ్రామ పంచాయతీ లో వెట్టి చాకిరీ చేస్తున్న ప్రభుత్వం మమ్ములను పర్మినెంట్ చేయుట లేదని మా యొక్క హక్కుల గురించి నేడు చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం వెళ్తున్న సందర్భం లో తేదీ :27/6/2025 తెల్లవారు జామున పర్వతగిరి పోలీస్ స్టేషన్ అధికారులు అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించారని పర్వతగిరి గ్రామపంచాయతీ కారోబార్ మేడిశెట్టి కర్ణాకర్ తెలిపారు. అరెస్ట్ అయిన కారోబార్ కరుణాకర్ తో పాటు డ్రైవర్ ప్రభాకర్, రజిని బాబు, మహేందర్ , రాజు తదితరులు ఉన్నారు.

# నేడు వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం హాజరు కాగలరు.

**-ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు బిఆర్ఎస్. పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు.**



పర్వతగిరి జూన్ 27 ( వృదయం ప్రతినిధి) పర్వతగిరి మండల కేంద్రంలో ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శుక్రవారం మాట్లాడుతూ. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన వర్దన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం వేదిక నాని గార్డెన్స్ ( ఉర్సు గుట్ట దగ్గర )సమయం ఉదయం 10గంటలకు జరుగును. పర్వతగిరిమండలంలోని అన్ని గ్రామాలలోని బి. ఆర్. ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజి సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, రైతు సంఘ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ సైనికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందింగా విజ్ఞప్తి చేసారు.

# నాగర్ కర్నూల్ నడిరోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

**-పట్టించుకోని మున్సిపల్ ఆర్ అండ్ బి అధికారులు ఇబ్బంది పడుతున్న ప్రజలు**



నాగర్ కర్నూల్ జూన్ 27(వృదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నడిబొడ్డున రోడ్డుపై నీళ్లు నిలబడిన పట్టించుకోని మున్సిపల్ ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వరి నాట్లు వేసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంగా ఆవిర్భించిన సౌకర్యాలు మాత్రం ఏమాత్రం పెరగలేదని దీనికి ఉదాహరణ నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నడిబొడ్డున ఎన్నో రోజులుగా గుంత ఏర్పడి నీళ్లు నిలబడి వాహనాలు వెళ్లినప్పుడు మనుషులపై పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్న అటు మున్సిపల్ అధికారులు కానీ ఆర్ అండ్ బి అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోకుండా చూసి చూడనట్టు రోజువారి ప్రయాణం చేస్తున్నారని ఆయన అన్నారు. నిత్య%శీ% రహదారి గుండా జిల్లా ఉన్నతాధికారులు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కలెక్టర్ ఎస్పీ తదితర ఉన్నతాధికారులు రోజువారి ప్రయాణం చేస్తున్న రోడ్డుపైన ఉన్న గోతులు కనిపించకపోవడం విడ్డూరమని ఆయన అన్నారు లక్షల రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేసే అధికారులు గోతులు పూర్చడంలో ఉత్సాహం చూపడం లేదని దీని మూలంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు కనీసం నీళ్లు మోరీలోకి పోవడానికి కూడా దారి లేక రోడ్డుపై గుంతలు పడుతున్నాయని వర్షం వస్తే ఒక చెరువు లాగా తలపిస్తుందని డ్రైనేజీలు పొంగి రోడ్లమీదకి రావడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు వర్షం పడితే మున్సిపల్ కార్మికుల పరిస్థితి వర్ణనతీతమని వడ్డ నీటిని కాలువలోకి మళ్ళించకుండా కార్మికుల పారకట్టలతో నీటిని తోయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు ఇప్పటికైనా రహదారిపై ఏర్పడ గోతులను పూడ్చడంలో మున్సిపల్ ఆర్ అండ్ బి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అంతటి కాశన్న శివ వెంకటేష్ కురుమయ్య సుధాకర్ కురుమూర్తి శివయ్య అంజి వీరేంద్ర ఆంజనేయులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తాం

**-రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 27(వృదయం ప్రతినిధి) ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించి, సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డెస్క్ బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలకు కావలసిన అవసరాలు గురించి మంత్రి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల బట్టలు, పుస్తకాలు, అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు మొట్టమొదటి సారిగా కాటారం మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను, ఉపాధ్యాయులను సంక్రాంతి, దసరా సెలవుల్లో హైదరాబాద్, ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలను తలదన్నేలా విద్యార్థులు విద్యను అభ్యసించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు ప్రతి పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు, అవసరాలు గురించి తెలుసుకొని నివేదికలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అధునాతనంగా తీర్చి దిద్దడానికి సహకరించాలని ఆదేశించారు. కాటారాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపకులు కోరిన విధంగా ప్రహరీ గోడ పునర్నిర్మాణం, సైన్స్ ల్యాబ్ కెమికల్స్ ను అందిస్తామని అన్నారు. లైబ్రరీ లో పుస్తకాలు, బెంచీలు, కంప్యూటర్ లను సమకురుస్తామని మంత్రి తెలిపారు. హై స్కూల్ లలో కూడా డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించడానికి విద్యాశాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్లలో డెంగ్యూ కేసు నమోదు

**-పారిశుద్ధ పనులు ముమ్మరం చేసిన అధికారులు**



చంద్రుగొండ, జూన్ 27: (వృదయం ప్రతినిధి) దామరచర్ల గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ ఓ వ్యక్తికి రావడంతో గ్రామంలో పారిశుద్ధ పనులను అధికారులు శుక్రవారం ముమ్మరం చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి మురుగునీటి నిల్వలు ఉండకుండా చూడాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. మురుగునీటి నిల్వలు ఉండే ప్రదేశాల్లో ఆయిల్బాల్స్ వేయాలన్నారు. ఖాళీ పాత్రాల్లో నీటి నిల్వలు ఎక్కువ రోజులు ఉండకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సూచించారు. డెంగ్యూ సోకిన వ్యక్తి కంచు బీరయ్యకు వైద్య సలహాలు ఇవ్వటం జరిగిందన్నారు...

## సిఎస్ రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.**



పర్వతగిరి, జూన్ 27 ( వృదయం ప్రతినిధి ): వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నందు ఇటీవల నూతనంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కే.రామకృష్ణ రావు ఐఏఎస్ ను శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



మరికల్ మండల జూన్ 27 ( వృదయం ప్రతినిధి ): కేంద్రంలోని శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సూర్య మోహన్ రెడ్డి ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క అర్హులైన ఇండ్లు లేని పేదవారు నిర్మించుకోవాలని ఆయన అన్నారు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు త్వరలో పూర్తి చేయాలని ఆయన అన్నారు గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య వీరన్న హరీష్ కుమార్ పి రామకృష్ణ పి శ్రీనివాసులు జింగిడి రవి గోవర్ధన్ రామకృష్ణారెడ్డి ఎం రఘు సత్యనారాయణ మహమ్మద్ రఘుపతి రెడ్డి మోహన్, వెంకటేష్ జై యాదయ్య సర్దాం తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పాలిసెట్ ప్రవేశాలకు కౌన్సిలింగ్ ప్రారంభం



నాగర్ కర్నూల్ జూన్ 27(వృదయం ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా జరిగుతున్న పాలీసెట్ 2025 ప్రవేశాల కౌన్సెలింగ్ లో బాగంగా బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఎ) లో ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం అయినట్టుగా ఆ కళాశాల ప్రిన్సిపల్ కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, పాలీసెట్-2025లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్ డిప్లొమా విద్యను అభ్యసించడానికి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరయ్యారని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ 29 వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీన్ వర్కాల శ్రీనివాసులు, ఫైనల్ వెరిఫికేషన్ ఆఫీసర్ శివ దొడ్ల, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆఫీసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ నాగలింగం, రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మనోజ్ కుమార్, ఫ్లో కంట్రోల్ ఆఫీసర్ యాదగిరి, సపోర్టింగ్ స్టాఫ్ బాలస్వామి, నగేష్,కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు అడిగితే అక్రమ అరెస్టులా

**-పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి**

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య**



నాగర్ కర్నూల్ జూన్ 27(వృదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11759 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న దాదావు 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేత్తనాలు వెంటనే చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని చలో హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి కి బయలుదేరుతున్న గ్రామపంచాయతీ కార్మికులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రజాస్వామిక పరిపాలన కొనసాగిస్తుందని హక్కులు అడిగితే జీతాలు ఇవ్వమని అడిగితే అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారని ఆయన మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే ప్రతి నెల ఒకటవ తేదీ వేతనాలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 18 మాసాలవుతున్న కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసమానతలు ఉద్యోగుల మధ్య కార్మికుల మధ్య కనిపిస్తున్నాయని ఒకటో తేదీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మురికి పని చేసే కింది స్థాయి కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు వేతనాల విషయంలో అసమానతలు చూపిస్తున్నారని ఈ అసమానతలు అన్ని రంగాల్లో కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో తేడాలు చూపిస్తున్నారని ఆయన అన్నారు. మరొకవైపు గ్రామీణ ప్రాంతాలే గ్రామీణ పల్లెలే పట్టణాలకు పట్టుకొమ్మలని చెప్పుకునే పాలకులు గ్రామీణ ప్రాంతాలను అందంగా ఉంచే కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వేతనాలు అడిగితే బడ్జెట్ లేదని కుంటి సాకులు చెప్తున్నారని పన్నుల రూపంలో వచ్చే వేలాది రూపాయలు ఎటు పోతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికులు సమర శంఖం పూరిస్తారని ఆయన సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కురుమయ్య శాంతయ్య యూసుఫ్ వెంకటయ్య కృష్ణయ్య బాలస్వామి సురేష్ నరేష్ మురళి రవి నరసింహ సుధాకర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ జాగిలాల నూతన గదులు ప్రారంభం



నారాయణపేట టౌన్ జూన్ 27(వృదయం ప్రతినిధి) జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్, పత్తి బజార్ కాలనీలోని పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన పోలీస్ జాగిలాల నూతన గదులను (డాగ్ కెనాల్) ను పూజ కార్యక్రమం నిర్వహించి ఎస్పీ డాగ్ స్కాడ్ ఇంచార్జ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రెడ్డిచే ప్రారంభింపచేశారు. అనంతరం పోలీస్ జాగిలాలు ఎస్పీకి గౌరవ వందనం చేశారు. ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో పోలీస్ జాగిలాల సౌకర్యార్థం నూతనంగా 6 గదులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోలీస్ జాగిలాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధునాతనంగా గదులను నిర్మించడం జరిగిందని ఈ సదుపాయాల ద్వారా పోలీస్ భద్రత సామాజిక సేవా సామర్థ్యం పెరుగుతుందని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ జాగిలాలు పేలుడు పదార్థాలు కనుక్కోవడం, మర్డర్ కేసులను, మాదకద్రవ్యాలను చేదించడంలో దిట్టా అని, కేసుల ఇన్వెస్టిగేషన్లో పోలీస్ జాగిలాల సేవలను జిల్లా పోలీసులు వినియోగించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ జాగిలాలకు ప్రతిరోజు వ్యాయామం చేపిస్తూ మెను ప్రకారం సరైన డైట్ పాటిస్తూ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి. రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ఐ నరసింహ, సిఐ శివ శంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, శివ శంకర్, మద్దయ్య జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి యూనియన్ లో చేరికల జోష్.



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 27 (వృదయం ప్రతినిధి)కొత్తగూడెం ఏరియా సింగరేణి పి వి కే 5 గనిలో ఇతర యూనియన్లలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులు కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి యూనియన్ లో పెద్ద సంఖ్యలో చేరడం జరిగిందని అన్నారు. పీవీకే 5 ఆవరణలో పిట్ సెక్రటరీ చిలకల రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ లో చేరిన కార్మికులకు వైస్ ప్రెసిడెంట్ రజాక్ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ ఐఎన్టీయూసీ యూనియన్ కేంద్ర అధ్యక్షులు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో రెవెన్యూ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో యూనియన్ మీద ఉన్న నమ్మకంతో చేరిన యువ కార్మికులు యూనియన్ లో క్రియాశీలక పాత్ర పోషించి యూనియన్ కు మంచి పేరు తేవాలని కోరారు. యూనియన్ లో చేరిన కార్మికులు బానోత్ హుస్సేన్ ,ఎల్. అఖిల్ ,ఎల్. శివ, బి. రవీందర్, బి .వెంకన్న, బి .నరేష్, ఎల్. ఈశ్వర్, సుధాకర్ ,ఎల్. గణేష్, టి. బాలకృష్ణ, బొక్క సందీప్ లు చేరారు . ఈ కార్యక్రమంలో బూటుక రాజేశ్వర్ రావు ,గౌస్, సకినాల సమ్మయ్య ,పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య, సీతారాం, వీరన్న, బాలు, వల్లాల సాంబమూర్తి, రామస్వామి ,కొమ్ము సాంబయ్య, ఘన్ శ్యామ్, రామ్మోహన్ రావు, ఎన్ వెంకటేశ్వర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర లో వంద పడకల హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలి



మధిర జూన్ 27 (వృదయం ప్రతినిధి) ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో మధిరలోని ప్రభుత్వ హాస్పిటల్ సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ నందు పేషెంట్లకు సరిపడా పడకలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత బిల్డింగ్ వర్షం కురవడం వల్ల నీళ్లు కారుతున్నాయి తేమగా ఉండటం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేషంట్లకు సరిపడా వసతులు వైద్యం అందుబాటులో ఉండటం లేదని అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన నూతన బిల్డింగ్ నిరుపయోగంగామారిందని అన్నారు. రోగ నిర్ధారణ పరికరాలు ఎక్కువ రోజులు పని చేయించకపోవడం వల్ల నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. మధిర ప్రాంతంలో ఉన్న ఏకైక పెద్ద హాస్పిటల్ ప్రారంభించకపోవడం మదిర నియోజకవర్గ ప్రజలకు తీవ్ర నష్టదాయకమని అన్నారు. అనంతరం హాస్పిటల్ ప్రారంభించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.

# జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి: శీలం నరసింహారావు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు.




మధిర జూన్ 27 (వుదయం ప్రతినిధి) జులై 9వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పేర్కొన్నారు. మధిర సిఐటియు ఆఫీసు నందు సిఐటియు కన్వీనింగ్ కమిటీ పడకంటి మురళి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో శీలం నరసింహారావు మాట్లాడుతూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సమ్మెను జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. అంతేకాకుండా కార్మికులకు 26 రూపాయలు వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, వని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, వెల్ఫేర్ పండులోకి వచ్చిన చందా నిధులతో నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ కవరేజ్ ఇవ్వాలని, ఫంక్షన్ తో సహా సమగ్ర సామాజిక పద్ధతిలో భాగస్వామ్యాలను చేయాలని, తదితర 20 డిమాండ్లతో కూడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జులై 9 వ తారీకు జరిగే దేశవ్యాప్త సమ్మెలోసంఘటన కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో హమాలీలు, ఆర్డబ్ల్యూఎస్ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ బిల్లులపై అనుమానాలు వద్దు

-బిల్లులు రాకుంటే నా ఇల్లు అమ్మైనా సహాయం అందిస్తాం
-మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్ జూన్ 27(వుదయం ప్రతినిధి) ఇల్లు కట్టుకుంటే ప్రభుత్వం బిల్లులు వస్తాయా రాదా అని అనుమానం వద్దని నా ఇల్లు అమ్మయినా మీకు బిల్లులు చెల్లిస్తానని క్రీడలు యువజన మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ మహిళల లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు అందించి ఆయన మాట్లాడుతూ మంజూరైన ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకోవాలని ప్రస్తుతం మక్తల్ కు మొదటి విడత లో 291 ఇండ్లు మంజూరైయ్యాని పూర్తిచేసి మళ్లీ ఇంకా ఇండ్లను మంజూరి చేయడానికి కలెక్టర్ తో సంభాషించానని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగులను లబ్ధిదారులకు అంద చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వము పేదలకు అండగా ఉండే ప్రభుత్వం అని మాటలు చెప్పేప్రభుత్వం కాదనడానికి లబ్ధిదారులకు ప్రెసిడెంట్లు అందజేయడం నిదర్శనమన్నారు .ఇప్పటివరకు రైతులకు కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ప్రస్తుతం రైతులు రైతు భరోసా అందించి సాగుకు సాయం అందించిన ఘనత తమదే అని ఆయన అన్నారు. లబ్ధిదారులందరూ ఇల్లు నిర్మించుకుంటే బిల్లులను విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాకు మంజూరు చేస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ ఇళ్ళనిర్మాణం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బిల్లుల పై అపోహలు వద్దని విడతల వారిగా బిల్లులు వస్తాయని పేర్కొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్స్ లను అందజేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శంకర్,స్థానిక ఎంపీడీవో. మున్సిపల్ కమిషనర్. పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా పిఆర్టియు టిఎస్ ప్రధాన కార్యదర్శి కి సన్మానం



నల్లబెల్లి, జూన్ 27 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నకిరెడ్డి మహేందర్ రెడ్డినీ నల్లబెల్లి పిఆర్టియు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండి పరిష్కరించే సంఘం పిఆర్టియు అని, రాష్ట్రంలో గల 103000 ఉపాధ్యాయలలో 78,000 పైగ సభ్యత్వంతో అత్యధిక సభ్యత్వం గల సంఘం పి ఆర్ టి యు టి ఎస్ అన్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్లబెల్లి మండల ఉపాధ్యాయులు చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో సంఘపటిష్టతకు ఉపాధ్యాయు లందరూ కృషి చేయాలన్నారు.నల్లబెల్లి మండల కార్యవర్గంచే పి ఆర్ టి యు టి ఎస్ వరంగల్ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి నక్కీరెడ్డి మహేందర్ ని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి , పూర్వ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ గఫార్ , నల్లబెల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉడుత రాజేందర్, భానోత్ కృష్ణ రాష్ట్ర బాధ్యులు గౌని చంద్రశేఖర్ , చిట్టి రెడ్డి తిరుపతి రెడ్డి , పురం బద్రీనాథ్ , లడే రవీందర్ రావు , రామస్వామి, కే వెంకట్ రామ్ నరసయ్య , ముత్తోజు బిక్షపతి గ, జిల్లా బాధ్యులు కంద కట్ల నాగరాజు , రాయరాకుల రజిత రాజు దంపతులు సీనియర్ ఉపాధ్యాయులు జి సదానందం, కర్ణ కంటి రామ్మూర్తి, మలల్ రావు, లింగమూర్తి, కృష్ణ కిషోర్ రాజన్ బాబు రవికుమార్ మరియు నల్లబెల్లి ఎమ్మార్సీ సిబ్బంది విజయ్, రవి, రాజేందర్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశం కోసం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



జయశంకర్ భూపాలపల్లి జూన్ 27(వుదయం ప్రతినిధి) స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశం కోసం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్ శుక్రవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి ప్రాథమిక పాఠశాల నుండి రాష్ట్రం లోని స్పోర్ట్స్ స్కూళ్ళ అడ్మిషన్ల కోసం జరుగుతున్న క్రీడలలో భాగంగా ఈనెల 25వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన క్రీడల ఎంపికలో భాగంగా కుదురుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలు జిముడ రహల్య, గోగుల అనుష్క, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని అన్నారు హైదరాబాదులో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో జులై 1వతేదీన రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.అదేవిధంగా పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సతీష్ ,సంధ్య తోపాటు విద్యావేత్తలు,గ్రామస్తులు క్రీడాకారులు,పిల్లలను అభినందించారని అన్నారు స్పోర్ట్స్ స్కూల్లో విద్యార్థినిలకు అడ్మిషన్ దొరుకుతుందని గ్రామ ప్రజలతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి జూన్ 27 (వుదయం ప్రతినిధి) : మండలం కోలన్ పల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట నర్సింగం, ప్యాక్స్ డైరెక్టర్ తోట యోగనందం తల్లి తోట రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి చిత్రపటానికి రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు నివాళు లర్పించి ఆ కుటుంబాన్ని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మున్నావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి , మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి యాదగిరి రెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షులు వంగాల నర్సయ్య , పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు

వర్ధన్నపేట సిఐ కొమ్మూరు శ్రీనివాస్



వర్ధన్నపేట జూన్ 27 (వుదయం ప్రతినిధి ) :కేజ్ వీల్ వాహనాలు రోడ్డు పై వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట సీఐ హెచ్చరించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల పై నడపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయని అన్నారు. ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన, సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, కావున ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో రోడ్డుపై నడపవద్దని అలా నడపడం వల్ల రోడ్డు డ్యామేజ్ అయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మొదటి సారి రొడ్డుపైకి వస్తే రూ.5000 జరిమానా, రెండవసారి వస్తే రూ.15000 జరిమానా, మూడవ సారి వస్తే ట్రాక్టర్ సీజ్ చేయడం జరుగుతుంది కాబట్టి ఇట్టి విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలని అన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ మృతికి "టిడబ్ల్యూజెఎఫ్" సంతాపం

-హన్స్ ఇండియా పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ గా ఆడెపు మహేందర్ సుపరిచితుడు
-కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహేందర్ గుండె పోటుతో మృతిచెందటం బాధాకరం



హనుమకొండ, జూన్ 27(వుదయం జిల్లా ప్రతినిధి) : మొన్నటికి మొన్న దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం గుండె పోటుతో మృతి చెందటం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆడెపు మహేందర్ మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్)బొక్క దయాసాగర్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తోపాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతూ తుదిశ్వాస విడువటం బాధాకరం. ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పది హేను సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతు జర్నలిస్టు సమూహాతో పాటు ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడిగా ఉన్నారు. ఆయన స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్. తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ గా పని చేశారు. ఆయన మృతికి టిడబ్ల్యూజెఎఫ్ సంతాపం ప్రకటిస్తు, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్ గా శ్రీకాంత్



నారాయణపేట టౌన్ జూన్ 27(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లాకు చెందిన విద్యార్థి శ్రీకాంత్ 18 ఏళ్ల విభాగంలో రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్ గా ఎంపికైనట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి వెంకటప్ప తెలిపారు. ధన్వాడ మండల%శీ% బుడ్డ మరి తాండకు చెందిన సీతమ్మ శంకర్ నాయక్ దంపతులకు చెందిన శ్రీకాంత్ డిగ్రీ మొదటి సంవత్సరము చదువుతూ కబడ్డీలో రాణించడం గొప్ప విషయం అని వారు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈనెల 28 నుంచి జూలై 1వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నారు. ఈ విద్యార్థిని నీ జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్ వ్యాయామ ఉపాధ్యాయులు అనంత సేన,బాలరాజ్ సాయినాథ్,రవికుమార్ రామకృష్ణ, విష్ణు లతో పాటు తదితరులు అభినందించారు.

# 88.73 లక్షలతో రోడ్లు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ
-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో పాటుగా నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు



హనుమకొండ, జూన్ 27(వుదయం జిల్లా ప్రతినిధి) : అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలోవరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి 31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు పాల్గొన్నారు. హంటర్ రోడ్డులో వాసవి కాలనీ, గాయత్రి కాలనీ లలో రూ.88.73 లక్షలతో నూతన అంతర్గత రోడ్లు నిర్మాణ పనులకు. శంకుస్థాపన చేశారు. తొలుత ఎస్సీ కాలనీ సుభాష్ గల్లి లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల చేతుల్లో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. గతంలో కూడా ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత పర్యటించిన సమస్యలను నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు సకాలంలో పనులను ప్రారంభించి, పూర్తి చేసుకోవాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సురేందర్, నాయకులు సత్తు రమేష్, కృష్ణ, పిండి రమేష్ యాదవ్, మామిండ్ల సురేష్, మునిసిపల్ అధికారులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ - చలో కరీంనగర్" పోస్టర్ ఆవిష్కరణలి

మానకొండూరు జూన్ 27(వుదయం ప్రతినిధి) మానకొండూరు నియోజకవర్గం లోని తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో మాదిగ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్టీలో ఉన్న మాదిగ మీూలకు తేదీ 29.06.2025 ఆదివారం ఉదయం 10.00 గంటలకు మాదిగ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ఇట్టి సందర్భంగా తిమ్మాపూర్ మండల సంఘ బాధ్యులు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు .ఇటీవలే నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణలి మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ ఎమ్మెల్యేలు కరీంనగర్ వస్తున సందర్భంగా అందరూ ఉదయం 10.00 గంటలకు వరకు చేరుకోవాలని అనంతరం లిబైక్ ర్యాలీలి తో కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై లిఉన్నతి ఫంక్షన్ హాల్ కులి చేరుకోవడం జరుగుతుందనీ దీనికిగాను ఈ కార్యక్రమంలో మాదిగ నాయకత్వంచే నడుస్తున్న అన్ని సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, కుల సంఘాలకు అంబేద్కర్ సంఘాలకు విద్యావంతులు మేధావులు, కళాకారులు,యువకులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ అఫీషియల్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎల్కపెల్లి సంపత్, పారునంది జలపతి,రెడ్డిగాని రాజు,అలువాల కుమార్,రాచపల్లి ప్రసాద్,కోయడ మురళి,బోయిని సంపత్, అలువాల అనిల్,మొలుగూరి సంపత్, వడ్లూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ నియమకం

జయశంకర్ భూపాలపల్లి జూన్ 27(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గా నిట్టూరి సంతోష్ ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ పలుగుల గ్రామ శాఖ అధ్యక్షుడు మానేం మహేష్, శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబును మహాదేవపూర్ మండల కేంద్రంలో పరుగుల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడంతో అదే సమయంలో నిట్టూరి సంతోష్ కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి అన్నారం, పలుగుల గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గా సంతోష్ ను నియమించారాని తెలిపారు ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



మంగాని అశోక్,ఎస్ సి సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు మాజీ ఎమ్ పి టి సి మంచినీళ్ల దుర్గయ్య,మాజీ సర్పంచ్ మచ్చ రాజయ్య,వడ్లకొండ సమ్మయ్య,సింగల్ విండో డైరెక్టర్, మాజీ సర్పంచ్ ఒద్ది చంద్రయ్య,ఎ స్ సి సెల్ ఉపాధ్యక్షులు గారే శంకర్,గ్రామ పెద్దలు మరియు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగిందని అన్నారు

# మధిర మున్సిపాలిటీలో అస్తవ్యస్తముగా అండర్ డ్రైనేజ్ పనులు.

మధిర జూన్ 27 (వుదయం ప్రతినిధి) బీజేపీ నాయకులు మధిర మున్సిపాలిటీలో 16 వార్డ్ లో జరుగుతున్న అండర్ డ్రైనేజ్ పనులు పరిశీలించటం జరిగింది. ఈ క్రమంలో కాంట్రాక్ట్ నిర్లక్ష్యం సృష్టంగా కనపడుతుంది, పైపులకోసం తీసిన గుంటలు పూర్తిగా పుడ్చాకుండ వదిలివేయటం వల్ల వర్షానికి నీళ్లు చేరి ఆ గుతలల్లో ప్రజలు పడ్డ సంఘటనలు జరుగుతున్నాయి, కాంట్రాక్టర్ ఒక రోడ్డు పూర్తి చేసిన తరువాతనే మరో రోడ్డుపై పనులు మొదలు పెట్టేలా మున్సిపల్ కమిషనర్ గారు చొరవ తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ అధ్యర్యంలో విజ్ఞప్తి చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ మరియు రూరల్ మండల అధ్యక్షులు, శివరాజ్ సుమంత్,



గడ్డం శ్రీహరి చౌదరి,జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు,జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,జిల్లా నాయకులు మర్యకట్ల స్వర్ణకార్, పాపట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృమూర్తియే దేశ భవిష్యత్తు

-శక్తి పీఠంలో ఘనంగా గోరింటాకు పండుగ

నారాయణపేట టౌన్ జూన్ 27(వుదయం ప్రతినిధి) ఆషాడం మాసం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని శక్తి పీఠం శ్రీ సంత్ మఠమూల మహాసంస్థానంలో మహిళల సామూహిక గోరింటాకు పండుగఅత్యంత వైభవంగా శుక్రవారం నిర్వహించారు. శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ శ్రీ డాక్టర్ శాంతనంద పురోహిత్ భక్తుల నిర్దేశించి మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మాతృమూర్తుల దేనినని అన్నారు. అంతకు ముందు మహిళలందరూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సామూహికంగా గోరింటాకు పండుగను



జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు దోమ సుధాకర్, మహిళా సేవా సమితి సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి.

-ఉమ్మడి వెలమ సంక్షేమ సంఘం అభివృదె దేయంగా పనిచేస్తా.
-శివరామ క్షేత్రంలో, గ్రామ దేవతకు మొక్కులు.
-ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునికి ఘనంగా సన్మానం.
-బొడ్రాయికి నీళ్లు పోసిన ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి.
-ధర్మరావుపేట వెలమ సంక్షేమ సంఘం.



ఖానాపురం జూన్ 27 (వుదయం ప్రతినిధి):గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలి వర్షాలు సమృద్ధిగా కువాలి పిల్లాపాపలు సుఖసంతోషంగా ఉండాలని శివరామ క్షేత్రంలోని పూజలు నిర్వహించి గ్రామ దేవత బొడ్రాయికి ఉమ్మడి వెలమ సంక్షేమ సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు గ్రామ దేవతకు నీళు పోసి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పసిరిక వంటల వనభోజనాలకు గ్రామ వెలమ కులస్తులు వెళ్తుండగా గ్రామ వెలమ కులస్తుల ఆహ్వానం మేరకు ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు నడిపెల్లి , ఉపాధ్యక్షుడు తక్కలపల్లి రవీందర్ రావు, ఈసీ మెంబర్ గంద్ర గోపాల్ రావులు పసిరిక వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. వెలమ కులస్తులను ఉద్దేశించి ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వెలమ కులస్తుల అభివృద్ధికి పాటుపడతానని సంఘం అభివృద్ధికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వెలమ బంధువులందరూ సలహా సూచనలు అందజేయాలని తెలుపుతూ, వెలమ సంక్షేమ సంఘంలో ప్రతి ఒక్కరు సభ్యులుగా చేరాలని తెలుపుతూ వెనుకబడిన వెలమ కులస్తుల పిల్లల చదువు కొరకు హాస్టల్ సౌకర్యం ఉన్నట్లు తెలుపుతూ, గ్రామంలోని వెలమ కులస్తులందరూ ఉమ్మడి జిల్లా సంక్షేమ సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. అలాగే గ్రామంలోని వెలమ సంక్షేమ సంఘం స్థలాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఉపాధ్యక్షులు ఈసి మెంబర్ గ్రామ వెలమ కులస్తులతో కలిసి స్థలాన్ని పరిశీలించి సంఘం భవన నిర్మాణానికి తమ వంతు సహకారాలు అందిస్తానని గ్రామ వెలమ సంఘానికి తెలిపారు. గ్రామ వెలమకులస్తుల ద్వారా 65 సభ్యత్వాలు నమోదైనట్లు సంఘం అధ్యక్షుడు నడిపెల్లి రాజేశ్వర్ రావు జిల్లా అధ్యక్షుడికి ఉపాధ్యక్షుడికి ఈసీ మెంబర్ కు 65 సభ్యత్వాల డాటాను అందజేసినట్లు గ్రామ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిని ఉపాధ్యక్షుడిని ఈసీ మెంబర్ను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బలుగూరి విజాకర్ రావు, గ్రామ వెలమ సంక్షేమ సంఘం కమిటీ కార్యదర్శి అడ్డూరు మోహన్ రావు, ఉపాధ్యక్షులు కొలుగోరి రవీందర్ రావు, సభ్యులు కత్తుల వెంకటేశ్వర్ రావు, ఆరెల్లి రామచందర్ రావు, పలేపాటి సంపత్ రావు, కోదాటి రవీందర్ రావు, నాగినేని వెంకన్న, కత్తుల సంపత్ రావు, పోల్సాని విద్యాసాగర్ రావు, తీగల విద్యాసాగర్ రావు, బొంపల్లి వెంకటేశ్వర్ రావు, ఎర్రబెల్లి విజయ్ కుమార్, సూర్నేని భుజంగారావు, ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు, తీగల దేవేందర్ రావు, నిమాని కిషన్ రావు, పున్నమినేని దేవేందర్ రావు, పున్నమిని రంజిత్ రావు వెలమ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది

-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





జయశంకర్ భూపాలపల్లి జూన్ 27(వుదయం ప్రతినిధి) దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. అనంతరం మహదేవపూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీడీపిఓ రాధిక, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట రాజబాబు, అక్బర్ ఖాన్,కట్కూ౦ అశోక్, విలాస్ రావు,సుధాకర్, కోట సమ్మయ్య, మంచినీళ్ళ దుర్గయ్య,సోహెల్, అస్రార్ ఖురేషి, పనేం మహేష్, కామెడీ శ్రీనివాసరెడ్డి, మడక ప్రతాప్ రెడ్డి,అశోక్, తోపాటు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పౌర హక్కుల పరిరక్షణలో కామ్రేడ్ ఓంకార్ పాత్ర ఎనలేనిది




వరంగల్ జూన్ 27 ( వుదయం ప్రతినిధి ) : పౌర హక్కులు రాజ్యాంగ పరిరక్షణ కోసం కామ్రేడ్ ఓంకార్ చేసిన ఉద్యమాలు త్యాగాలు ఎనలేనివని ఆయన స్ఫూర్తితో ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని పౌర హక్కులను రక్షించుకునేందుకు ప్రతి పౌరుడు పూనుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సిపిఎం జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల న్యూ డెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కనపెల్లి యాదగిరి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు నున్న అప్పారావు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి కేడల ప్రసాద్ ఫుడ్ అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యులు బానోతు సంగులాల్ లు పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజా సంఘాల బాధ్యులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పౌర హక్కుల పరిరక్షణకై అసెంబ్లీ టైగర్ మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ పాత్రను వివరిస్తూ అధ్యక్షత వహించిన పెద్దారపు రమేష్ నోట్ ప్రవేశపెట్టారు. అనంతరం సమావేశానికి హాజరైన వక్తులు ప్రసంగిస్తూ కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఈడి సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమంగా జైలులో పెట్టుతున్నదని విమర్శించారు. అర్బన్ నక్సలైట్లని టెర్రరిస్టులని రకరకాల పేర్లతో నిర్బంధం ప్రయోగిస్తూ మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లతో అడవిలో మూలవాసులైన ఆదివాసీలను కాల్చి చంపుతున్నారని అటవీ సంపద కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుటకు దోచిపెడుటకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో ఆర్టికల్స్ 14 నుంచి 24 లో పొందుపరచబడిన స్వేచ్ఛ సమానత్వ మత విద్య సాంస్కృతిక రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పౌరులుగా స్వేచ్ఛగా జీవించలేని స్థితికి నెట్టివేస్తున్నారని 1975 ఎమర్జెన్సీ కంటే భిన్నంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తూ ప్రజాస్వామిక పత్రిక స్వేచ్ఛను సైతం హరించి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు కామ్రేడ్ ఓంకార్ పౌర హక్కులు శాంతిభద్ర సమస్యలపై అసెంబ్లీలో సుమారు రెండు గంటలకు పైగా మాట్లాడి ప్రజా పోరాటాల పరిరక్షణకై హక్కులకై గలమెత్తి చట్టసభలకు వన్నె తెచ్చి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా భార్గవ కమిషన్ వేయించి సాక్షులను ప్రవేశపెట్టి పాలకవర్గాల గుట్టు రట్టు చేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ ఓంకార్ ని ఆయన పౌర హక్కుల రక్షణ కోసం చేసిన కృషి నేటికీ ఎంతో అనుసరణీయమన్నారు. ఈ క్రమంలో ప్రమాదంలో ఉన్న పౌర హక్కులను కాపాడుకునేందుకు వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రతి పౌరుడు ఉద్యమాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు నలిగంటి చంద్రమౌళి ప్రజాసంఘాల నాయకులు ఓదెల రాజన్న అనిత ఎండి ఇస్మాయిల్ ఐతం నాగేష్ మైదం సంజీవ్ ఎండి సలీం ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ అప్పన్నపూరి నరసయ్య నలివెల రవి పరిమళ గోవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రోళ్లకల్లు రెవిన్యూ పరిధి గిరిజనులకు అవగాహన కల్పించిన

-ఎంపీడీఓ మాలోతు. శంకర్ నాయక్. తహసీల్దార్ టి. వెంకటస్వామి.



పర్వతగిరి జూన్ 27 ( వుదయం ప్రతినిధి ) : పర్వతగిరి మండలం రోలకల్లు రెవిన్యూ గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్థానిక ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ధర్తీ అబ- జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పై అవగాహన యోజన వందన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్వతగిరి తహశీల్దార్ టీ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొనగా డీటీ డబ్ల్యూ ఓ సౌజన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ. వరంగల్ జిల్లాలో దర్తి అబ - జన్ జాతీయ ఉత్కర్ష అనే ఈ పథకం కింద మన మండలంలోని రావూరు మరియు రోలకల్లు ఎంపీగా అయినది వచ్చే నెల 15వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు అది మీ అదృష్టంగా భావించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆధార్ కార్డు కులు నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, పోషన్ ,అభియాన్ , ఆయుష్మాన్ , భారత్ , పిఎం మాతృ వందన యోజన టీబి ముత్తు భారత్ ,మిషన్ , ఇంద్రధనస్సు , పీఎం జన్ - ధన్ యోజన , స్టాండ్ ఆఫ్ ఇండియా , స్కీమ్ ముద్ర యోజన , యోజన పీఎం విశ్వకర్మ యోజన ,కిసాన్ క్రెడిట్ కార్డు , పీఎం కిసాన్ ,ఎంజిఎన్ఆర్ జీ ఏ ,తదితర వాటిపై వివరించి అవగాహనా కల్పించారు. తహసిల్దార్ టి వెంకటస్వామి మాట్లాడుతూ ఆధార్ కార్డు లేని వారు తమ పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రంతో తల్లిదండ్రుల ఆధార్ కార్డు ఇద్దరిలో ఒకరు ఆధార్ కార్డు నమోదు కేంద్రానికి వచ్చి నమోదు చేసుకోవాలని వివరించారు. కుల ధ్రువీకరణ పత్రాలు , అవసరము ఉన్న వారు ఏదైనా ఒక ధ్రువీకరణ పత్రంతో పాటు గతంలో మీ కుటుంబ సభ్యులకు ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రము జిరాక్స్ కాపీని జత చేసి కుల ధ్రువీకరణ పత్రము పొందవచ్చని తెలిపారు. నివాస ధ్రువీకరణ పత్రము అవసరం ఉన్నవారు ఆధార్ తదితర అడ్రస్ తో కూడిన పత్రాన్ని జతచేసి నివాస ధ్రువీకరణ పత్రము ఉండవచ్చు అని తెలిపారు. ఐ.సి. డి.ఎస్ సూపర్వైజర్ సరూప రాణి మాట్లాడుతూ... పోషన్, అభియాన్, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు బాలింత తల్లులకు జీరో నుండి మూడు సంవత్సరాల పిల్లలకు పౌష్టిక హారము అందించడం జరుగుతుందని అలాగే పిల్లల వయసు ఎత్తు బరువు ల గురించి పూర్తిస్థాయిలో వివరించారు, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే పిల్లలు యూనిఫార్మ్ వేసుకొని వెళ్తున్నారని సంతోషంగా వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. పైన తెలిపిన అన్ని రకాల కార్యక్రమాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య పౌర సరఫరాల శాఖ అధికారి కృష్ణయ్య, పి. హెచ్. సి.మెడికల్ అధికారి ఉదయ్ రాజ్, డి టి సి ఎస్ మధుసూదన్, ఎంపీ ఓ శేషు. వివిధ బ్యాంకు మేనేజర్లు ఏపీవో సుశీల్ కుమార్ ,ఏపిఎం తోట కృష్ణమూర్తి , ఐ సి డి ఏ సూపర్వైజర్ స్వరూప రాణి , ఫారెస్ట్ ఆఫీసర్ పి. రమేష్ ఆధార్ సెంటర్ ప్రతినిధి కే. శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్స్ పద్మ, కోమలత , కల్పన , మహిళా సంఘం లీడర్స్ ఆయాలు, ఆశా వర్కర్లు, ఎస్టీ యువతీ , యువకులు, మహిళలు , రైతులు వివిధ శాఖల ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సిద్ధాంతం కలిగిన పార్టీ సిపిఎం: పొన్నం వెంకటేశ్వరరావు సిపిఎం రాష్ట్ర నాయకులు.



మధిర జూన్ 27 (వుదయం ప్రతినిధి) అధికారం కోసం జరిగే కొట్లాటలలో మార్పు జరిగేది పార్టీలు మనుషులు తప్ప బూర్జవా పార్టీల విధానాలు మాత్రం మారవని ఈ సమాజంలో విశిష్ట సిద్ధాంతం కలిగిన రాజకీయ పార్టీ సిపిఎం పార్టీ ఒకటేనని సిపిఎం పార్టీ మాజి రాష్ట్ర కమిటి సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు కామ్రేడ్ స్వర్గీయ రామిశెట్టి పుల్లయ్య భవనము నందు శుక్రవారం ప్రారంభించారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్ నాయకులు కోటి సుబ్బారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. రెండు రోజులు నిర్వహించే శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు జరిగిన శిక్షణ తరగతులలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ%శీ%గా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడతూత్వరలో జరుగునున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఎర్రుపాలెం మండలంలో నిర్వహించబడిన రాజకీయ శిక్షణా తరగతులు దోహదపడాలని విజయం సాధించడం కోసం కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమం విశిష్టత అనే అంశంపై పొన్నం వెంకటేశ్వరరావు సాయంత్రం పార్టీ కేంద్ర మహా సభల తీర్మానంపై పాపినేని రామ నరసయ్య బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం మత రాజకీయాలు చేస్తున్న బిజెపి దేశానికి అత్యంత ప్రమాదకరమైనదని ఆర్ఎస్ఎస్ అడుగుజాడలలో నడుస్తుందని విమర్శించారు. ఏడాదిన్నర కాలంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని సమస్యలతో గ్రామాలు కునారిల్లుతున్నాయని అన్నారు. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అన్నారు. కార్మిక వర్గ నాయకత్వంలో విప్లవం సాధించడం కోసం పార్టీ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని రాజకీయ చైతన్యాన్ని అలవర్చుకొని కొనసాగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా గ్రామాల లో కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గామాసు జోగయ్య,సగుర్తిసంజీవరావు,గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, మేడగాని తిరుపతిరావు, దూదిగం బసవయ్య, గోధుమ వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్, కన్నెబోయిన శ్రీను, షేక్ ఫకీర్, దివ్వెల వీరాంజనేయులు, గొల్లపూడి లక్ష్మి నాగులవంచ వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ కాగానే కూల్చిన ప్రహరీ గోడను కట్టించడం వెనక ఆంతర్యం ఏమిటో.

-అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా?
-మాజీ కౌన్సిలర్ జయంతి లాల్




పరకాల జూన్ 27 (వుదయం ప్రతినిధి)::పరకాల బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీజేపీ నాయకుడు జయంత్ లాల్ పై నిన్న పెట్టిన అక్రమకేసు పై భాధితులు సూర విజయ రాజయ్య దంపతులు ఇరువురు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21వార్డు కౌన్సిలర్ జయంత్ లాల్ మాట్లాడుతూ పరకాల పట్టణానికి చెందిన సూర రాజయ్య (10వ వార్డ్)గత రెండేళ్లు తన ఇంటి స్థలంలో కొంత ఆక్రమణకు గురైందంటూ తన భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారంటు ఆవేదనతో పలు మార్లు మున్సిపల్ అధికారులకు, కలెక్టర్ కి వినతి పత్రాలతో తన గోడు వెళ్ళబోసుకున్న ఫలితం దక్కక పోవడంతో స్థానిక మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ ని కలవగా దిని పై జరిగిన అన్యాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ని కలిసి పై విషయం పై వివరించిన వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులను ఆక్రమ కూడా గోడను కూల్చివేయాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. అప్పటి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మ పోలీస్ ప్రొటెక్షన్ తీసుకొని అక్కడి అక్రమ కట్టడాలను గోడను కూల్చడం జరిగింది. గత కొద్దిరోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ గా భాధ్యతలు తీసుకున్న రెండు రోజులకే అక్రమ కట్టడాలకు అనుమతులు ఇవ్వడం గమనార్హం.. ఇదే అంశం పై మున్సిపల్ కమిషనర్ సుష్మ ని అడుగగా పరకాల ప్రాంతంలో నాలాలపై, కల్వర్టులపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను ప్రశ్నించ్చినందుకు నాపై లేనిపోని నిందలు వేస్తూ బీజేపీ పార్టీని, పార్టీ ఉనికిని దెబ్బతీయాలనే దురుద్దేశంతో అక్రమ కేసులు పెట్టి నన్ను దోషిగా చూపించాలానే కుట్ర పన్నారని మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా..కాళీ ప్రసాద్ మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ పై అక్రమ కేసులు పెట్టినందుకు అనేక సందర్భాలలో మా కౌన్సిలర్ను ఇబ్బందులకు గురి చేసినందుకు కాంగ్రెస్ నాయకులపై అధికారులపై ఆయన స్పందిస్తూ మీరు ఎలాంటి అక్రమ కేసులు బనాయించిన ప్రజల తరఫున పోరాడటానికి మా కార్యకర్తలు నాయకులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. రాజకీయంగా మాజీ కౌన్సిలర్ ను అనగదొక్కాలని చూస్తుంటే బిజెపి పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నిన్న బీజేపీ నాయకుడిపై పెట్టిన అక్రమ కేసును వెనక్కి తీసుకోవాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పరకాల మున్సిపాలిటీలో అత్యధిక సీట్లు బిజెపి పార్టీ కైవసం చేసుకొని కాషాయం జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. భాధితుడు సూర విజయ రాజయ్య మాట్లాడుతూ నా ఇంటి స్థలం ఆక్రమణకు గురవుతుందని ఆవేదనతో పలు మార్లు అధికారులను సంప్రదించిన ఫలితం లేకపోవడంతో మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ కి నా భాదని తెలుపగా నాకు సహాయం చేయడానికి వచ్చిన వ్యక్తి పై డబ్బులు తీసుకుంటున్నారని అరోపించడం బాధాకరం. నాకు జరిగిన అన్యాయన్ని ప్రశ్నించినందుకు అతని పై కేసులు పెట్టడం న్యాయం కాదన్నారు. గతంలో టి పీ ఓ సుష్మ గారిని కలవడానికి వెళ్ళినప్పుడు తన ఛాంబర్లోకో మాకు అనుమతి ఇవ్వలేదని మమ్మల్ని బయిటికి పొమ్మంటుందని తెలిపినందుకు అట్టి విషయాన్నీ ప్రశ్నించిన కౌన్సిలర్ పై దుర్భాశాలడాడు, బూతులు తిట్టాడని అబద్దపు ఆరోపణలు చేసింది కాకా ఆవేదనతో మాకు చావు తప్ప వేరే మార్గం లేదని పురుగుల మందు తాగుతామని అన్నందుకు మమ్మల్ని చావుకు ప్రోత్సహించాడని అతనిపై అనేక ఆరోపణలతో అక్రమంగా కేసు పెట్టారని అన్నారు..అన్యాయం జరుగుతున్న వారికి ఎవరు సహాయం చేసిన ఇలాగే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతారా అంటూ భాధిత కుటుంబం ప్రశ్నించారు. మాజీ కౌన్సిలర్ పెట్టిన కేసును వాపస్ తీసుకుని మాకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలనీ వారు వేడుకొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య ,మాజీ కౌన్సిలర్స్ కొలనుపాక భద్రయ్య , బెజ్జంకి పూర్ణాచారి ,బాసాని సోమరాజు, ఎర్ర రామన్న , మేకల రాజవీరు , కానుగుల గోపినాథ్ , పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్త%శీ% గుండెబోయిన నర్సయ్య, వెనిశెట్టి శారద, గణేష్ , నరేష్ , మరాఠి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**–డీఎంహెచ్ఓ హరీష్ రాజ్**



లక్షెట్టిపేట, జూన్ 27 (వుదయం ప్రతినిధి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల ద్వారా సంక్రమించే డెంగీ, మలేరియా తదితర వ్యాదులను నియంత్రించవచ్చునని డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాలలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ... గత సంవత్సరం ఇటిక్యాలలో అత్యధికంగా డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ సీజన్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వారానికి రెండుసార్లు డ్రైడే కార్యక్రమం చేపట్టి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఇంటి పరిసరాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దీంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ సంవత్సరం ఇటిక్యాలను డెంగ్యూ రహిత సెంటర్ గా ప్రకటించేలా కార్యాచరణలు రూపొందించుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, వెంకట్రావుపేట ప్రథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్, సిహెచ్ఓ లింగారెడ్డి, హెచ్ ఈ ఓలు నాందేవ్, లక్ష్మణ్, స్వామి, సూపర్వైజర్ మార్తా, హెల్త్ అసిస్టెంట్ ఇసాక్ మహమ్మద్, ఏ ఎన్ ఎం విజయదశమి, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# పర్వతగిరి మండల సోషల్ మీడియా నాయకుడు గబ్బేట నరేష్ కుటుంబ సభ్యులను పర్మశించిన..

**–బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి.**



పర్వతగిరి జూన్ 27 ( వృదయం ప్రతినిధి): బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి శుక్రవారం పర్వతగిరి మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు చింత నెక్కొండ గ్రామ నివాసి దబ్బెట నరేష్ తల్లి దబ్బేట లక్ష్మి ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించగా వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు %ూనెంప్తుఎ% నరసయ్య, జీడి గట్టయ్య , ఏర్పుల రాజు యాదవ్, తాళ్ల సురేందర్, తాళ్ల విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

**–రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి, వెల్దండ మండల అధ్యక్షుడు జంగయ్య.**



వెల్దండ జూన్ 27 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండా రేషన్ డీలర్ గమ్లికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేత ప్రతి నెల రేషన్ బియ్యం ఇచ్చే క్రమంలో దుమ్ము, ధూళితో డీలర్లు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం బారిన పడుతున్నారని, అనారోగ్యం కారణాలతో మృతి చెందిన రేషన్ డీలర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వెల్దండ మండల అధ్యక్షుడు జంగయ్య కోరారు. ఇటీవల వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తాండ రేషన్ డీలర్ గమ్లి భర్త తావుర్యా నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు.. దీంతో శుక్రవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని రేషన్ డీలర్ గమ్లికి అందజేశారు.. కుటుంబ సభ్యులను ఓదార్చారు.. రేషన్ డీలర్ గమ్లి భర్త తావుర్యా నాయక్ మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు నరసింహ, బాలరాజు,చంద్రశేఖర్, వెంకటయ్య,జగదీశ్వర్, ఆర్కే గౌడ్, మల్లేష్, గణపతి, శ్రీనివాసులు, గోపాల్, తదితరులు ఉన్నారు.

# అక్రమ వెంచర్ ను అడ్డుకున్నందుకు అధికారి పై అవినీతి ఆరోపణలు

**–మీడియా సమావేశంలో వెంచర్ పై వివరాలు వెల్లడించిన టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జూన్ 27 (వుదయం ప్రతినిధి): డోర్నకల్ పట్టణంలో సర్వే నెంబర్ 118, 121, 122, లో సుమారు మూడు ఎకరాలలో చిర్ర వీరభద్రం, పంపు బావి తండా, సమీపంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వెంచర్, నిర్మించడంతో డోర్నకల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్, అడ్డుకొని అక్రమ వెంచర్ లో నిర్మించిన రోడ్లను తొలగించడంతో... వెంచర్ యాజమాని, వీరభద్రం నాపైన తప్పుడుగా లంచం డిమాండ్ చేశారని ఆరోపణలు చేయడంలో నిజాలు లేవని రమేష్ మీడియా సమావేశంలో తెలిపారు... డోర్నకల్ మండలం ప్రజలకు వీరభద్రం,నిర్మించిన వెంచర్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో ప్లాట్లు కొనుగోలు చేయకూడదని తెలిపారు. గతంలో కూడా ఈ వెంచర్ పై పంపు బావి తండా వాసులు ఫిర్యాదు చేశారని తెలిపారు. వెంచర్ యజమాని వీరభద్రం నాపైన ఎన్ని ఆరోపణ చేసినా గానీ నిబంధన విరుద్ధంగా ఉన్న ఈ వెంచర్లను అడ్డుకొని తీరుతానని హెచ్చరించారు.. వెంచర్ యజమాని వీరభద్రానికి తోడుగా డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీనివాస్, జతకలిసి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు.. నాపైన రాజకీయంగా ఎంత ఒత్తిడి తెచ్చిన ప్రజలకు అన్యాయం జరగనియ్యనని రమేష్ తెలిపారు..

# నూతన మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ



లక్షెట్టిపేట, జూన్ 27 (వుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట నూతన మున్సిపల్ కమిషనర్ గా కె. సంపత్ కుమార్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన మారుతి ప్రసాద్ బదిలీ కాగా ఆయన స్థానంలో హైదరాబాద్ సెక్రటేరియట్లో పనిచేసిన సంపత్ కుమార్ ప్రమోషన్ పై లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ గా వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు కమిషనర్ కు శాలువాతో సన్మానించి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.



చంద్రుగొండ, జూన్ 27 :( వుదయం ప్రతినిధి ) జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆకస్మిక సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఎస్సై శివరామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు...

# 34 కోట్ల 70 లక్షల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**–ఎంపీ మల్లు రవి ,ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**



కల్వకుర్తి 27 జూన్ (వు దయం ప్రతినిధి) నియోజకవర్గంలో 34 కోట్ల 70 లక్షలతో అభివృద్ధి పనులకు శుక్రవారం ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు కశిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లు శుక్రవారం శంకుస్థాపన చేశారు. చాంద్రాయణపల్లి వద్ద చారకొండ నుండి చాంద్రాయణపల్లి వరకు 4.50 కోట్లతో నిర్మించే %దీ% రోడ్డుకు, చాంద్రాయణపల్లి వద్ద గోకారం నుండి తుర్కలపల్లి మధ్యలో 4.60 కోట్లతో నిర్మించే బ్రిడ్జికి, %బీ% నగర్ నుండి పొల్కంపల్లి వరకు జంఘారెడ్డిపల్లి తిమ్మరాశిపల్లి మీదుగా 25.60 కోట్లతో నిర్మించే %దీ% రోడ్డుకు మరియు ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో షట్టర్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి, చారకొండ, వెల్దండ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే



అన్నపురెడ్డిపల్లి జూన్ 27:( ఉదయం ప్రతినిధి )అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామ పంచాయతీలలో మూడు కోట్ల 74 లక్షల 27 వేల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను శుక్రవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్థానిక అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శిలాఫలకాలను ప్రారంభించి రిబ్బన్ కటింగ్ చేసి ఆయా గ్రామాల ప్రజలకు అందజేశారు.అనంతరం ఎర్రగుంట ప్రాథమిక విద్యాయోగ కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యశాలలో ఉన్నటువంటి వివిధ సమస్యలను మండల వైద్యురాలు ప్రియాంక ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేముల రమణ, పర్సా వెంకట్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వనమా గాంధీ మండల యువజన అధ్యక్షుడు వేముల నరేష్, అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాణావత్ భీముడు నాయక్,సయ్యద్ అహ్మద్,సుభాని, కట్ట శివ, మరకల లక్ష్మారెడ్డి, వీరబోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ఇండ్ల స్థలాలు ఇచ్చి 24 సంవత్సరాలు అవుతున్న మౌలిక సదుపాయాలు అందించని ప్రభుత్వం

**–జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి**



అలంపూర్ జూన్ 27 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ఏక్లాస్ పురంకు వెళ్ళే రోడ్డుకు ఆనుకొని ఉన్న ఇండ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం ఎమ్మెల్యే గట్టు భీముడు సహకారంతో పేదలకు అందజేసింది. ఇప్పుడు 24 సంవత్సరాలు అవుతున్న కనీస మౌలిక సదుపాయాలు ప్రభుత్వం అందించడం లేదు. అక్కడ మిషన్ భగీరథ, లేకపోవడంతో నీటి కొరత, విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో విద్యుత్తు లేదు, డ్రైనేజీ వ్యవస్థ లేదు,ఎటు చూసినా కంప చెట్లు ఉండటం వలన విష సర్పాలు తిరుగుతూ ఉన్నాయి. వీటిని చూసిన ప్లాట్ల లబ్ధిదారులు భయభ్రాంతులకు గురై, అక్కడ ఉండడం లేదు. కావున తక్షణమే అక్కడ ఉన్నటువంటి ముళ్ళకంపను తొలగించి, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయవలసిందిగా, ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.లేనిపక్షం లో లబ్ధిదారుల తో కలిసి పెద్దయత్తున ఆందోళన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్సేన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, ఓబుల్ రెడ్డి, వీరయ్య ఆచారి, వీరేష్ గౌడ్, నరసింహులు మరియు స్థలం యొక్క లబ్ధిదారులు పాల్గొన్నారు

# సి ఎమ్ ఆర్ ఎఫ్. చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ జూన్ 27 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే విజయుడు ఉండవెల్లి మండలం పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన యజ్ఞం లక్ష్మీదేవి గకి 1,75,000 లక్షల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ.



కుత్బుల్లాపూర్, జూన్ 27,(వుదయం ప్రతినిధి),సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం ద్వారా మంజూరైన ఎల్.ఓ.సి. చెక్కులను చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక నాయకుల సమక్షంలో ముగ్గురు లబ్దిదారులకు అమ్తుల్లా తస్లీం రోడ్డమిస్త్రీ నగర్ నివాసి రూ. 2,00,000/-, బేసన్ గౌరి బాయి, గాంధీ నగర్ నివాసి రూ. 75,000/-, గుడ్డితి రామాంజనేయులు ద్వారకా నగర్, చింటల్ నివాసి రూ. 75,000/-, సి ఎం అర్ ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రూ.3,50,000/- విలువగల ఎల్.ఓ.సి. చెక్కులను లబ్దిదారుల కుటుంబసభ్యులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో 131 డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.ఎం గౌరీష్, 125 డివిజన్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామి రెడ్డి, ఉద్యమకారుడు కస్తూరి బాలరాజు, సురేందర్ రెడ్డి, కళ్ళెం శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి.

**–తెలంగాణ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేసేదెప్పుడు?**
**–విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్ద ఉన్నా "మారని విద్యావ్యవస్థ."**
**–ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.**

మేడిపల్లి 27 జూన్ (వు దయం ప్రతినిధి) ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ లో పత్రిక సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను "అంగడి సరుకుగా" మార్చాయని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు,ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజులంటూ లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, తెలంగాణలో కార్పొరేట్ విద్యాసంస్థలు శ్రీ చైతన్య, నారాయణ ఇతర విద్యాసంస్థలకి విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడం ద్వారా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, కనీసం వాటిని నియంత్రించే చర్యలు కూడా తీసుకోవడం లేదు. విద్యాసంస్థల్లో ఎటువంటి వ్యాపార కార్యకలాపాలు చేపట్టవద్దంటూ అనేక జీవోలు ఉన్న వాటిని తుంగలో తొక్కి వారి సొంత చట్టాలను అమలు చేస్కుంటూ.. విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని,వారి రక్తాన్ని జలగల్లా పట్టి పీడిస్తున్నారని అన్నారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా పేదవాడు విద్యను కొనుక్కునే స్థానంలో ఉన్నాడని, ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి పాలకులు చోద్యం చూస్తున్నారు, ప్రభుత్వ విద్యారంగానికి కావాల్సిన నిధులు, యామకాలు చేపట్టకుండా, మౌలిక వసతులు కల్పించకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు,ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టాలు తెచ్చినా వాటిని అమలు చేయడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని, వారు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి వారు చేస్తున్న ఫీజుల దోపిడీకి సహకరిస్తున్నారని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు విద్యాసాగర్ , మనోహర్ , ఆదిత్య , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డ



జగిత్యాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) గొల్లపల్లి నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణసాగర్ రెడ్డి శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

# కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

**–సర్వేయర్ తేజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన**
**–ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) జిల్లాలో కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినట్లు గద్వాల శాసనసభ్యుడు కృష్ణమోహన్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రం గంటవీధిలో గల ఇటీవల హత్యకు గురైన తేజేశ్వర్ కుటుంబ సభ్యులను పమర్శించారు. ఎమ్మెల్యే తేజేశ్వర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి చెందిన తేజేశ్వర్ హత్య బాధాకరమన్నారు. ఇటీవల పాతపాలెం లో ఇదే తరహాలో హత్య చేయబడిందన్నారు. ఇలాంటి కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులే పరిష్కారం అన్నారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన నిందితులను ఆరు నెలల్లోపు శిక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల నిందితులకు శిక్ష పడడం వల్ల బాధితులకు న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రభుత్వ పరువు తీసే విధంగా ఉన్నాయని, జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఫాస్టా కోర్టు ఏర్పాటు చేయడమే మంచిదన్నారు. దీని ద్వారా తప్పు చేసిన వారికి త్వరగా శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. కేసును త్వరితగతిన చేదించిన పోలీసులను ఎమ్మెల్యే అభినందించారు. నిందితులకు త్వరగా శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారు భాస్కర్ , జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, కృష్ణ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు గోవిందు కురుమన్న, ధర్మ నాయుడు కొత్త గణేష్, షాషా జయరాములు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్






## ఐటీఆర్ గడువు దాటిన తర్వాత దాఖలు చేస్తే వడ్డీ, జరిమానా చెల్లించాల్సి ఉంటుందా?

ఇది ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు చెల్లించే లేదా చూపించే పన్ను బాధ్యత. ఇది మన మొత్తం పన్ను బాధ్యత ఎంత? ఎంత టీడీఎస్ తగ్గింపు ఉంటుంది? ఎంత అడ్వాన్స్‌డ్ టాక్స్ చెల్లించాము మొదలైన వాటిని లెక్కిస్తుంది. ఈసారి ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడానికి జూలై 31గా ఉన్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించారు. ఫారమ్ 16 అందకపోవడం వంటి వివిధ కారణాల వల్ల ఐటీఆర్ దాఖలు ఆలస్యం కావచ్చునని ఆందోళన చెందుతున్న పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఉపశమనం కలిగించింది. అయితే, జూలై 31లోపు స్వీయ-అంచనా పన్ను చెల్లించాలా వద్దా అని కొంతమంది ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో తమ సందేహాలను వ్యక్తం చేశారు. ఎకనామిక్ టైమ్స్ నివేదిక కొంతమంది నిపుణుల అభిప్రాయాలను కోరడం ద్వారా ఈ ప్రశ్నకు ముగింపు పలికింది. ఐటీ రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించినందున, స్వీయ-అంచనా పన్ను చెల్లించడానికి కూడా సమయం ఉంటుంది. గతంలో జూలై 31 లోపు పన్నులు చెల్లించాల్సి ఉండేది. ఆ తర్వాత చెల్లిస్తే జరిమానా చెల్లించాల్సి వచ్చేది. అదనంగా వడ్డీతో సహా పన్ను చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు సెప్టెంబర్ 15 వరకు గడువు ఉంది. ఇది మనం ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు చెల్లించే లేదా చూపించే పన్ను బాధ్యత. ఇది మన మొత్తం పన్ను బాధ్యత ఎంత? ఎంత టీడీఎస్ తగ్గింపు ఉంటుంది? ఎంత అడ్వాన్స్‌డ్ టాక్స్ చెల్లించాము మొదలైన వాటిని లెక్కిస్తుంది. చివరకు, ఏదైనా పన్ను బకాయి ఉంటే దానిని చెల్లించాలి. సెప్టెంబర్ 15 తర్వాత మీరు పన్నులు చెల్లిస్తే, మీరు 1% వడ్డీ చెల్లించాలి. ఈ వడ్డీ నెలవారీగా ఉంటుంది. మీరు ముందస్తు పన్ను చెల్లించకపోతే లేదా తక్కువ చెల్లించినట్లయితే, మీరు ఆ మొత్తానికి 1% నెలవారీ వడ్డీని చెల్లించాలి. స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, వ్యాపార సంస్థలు వారి ఆదాయపు పన్ను బాధ్యత రూ. 10,000 దాటితే ముందస్తు పన్ను చెల్లించాలి. జీతం పొందుతున్న వ్యక్తులు వారి జీతం కాని ఆదాయపు పన్ను బాధ్యత రూ.10,000 దాటితే ముందస్తు పన్ను చెల్లించాలి. ఇతర ఆదాయంలో వాటాల అమ్మకం, ఆస్తి, అద్దె, FD వడ్డీ, ఫ్రీలాన్సింగ్ ఆదాయం మొదలైన వాటి నుండి వచ్చే మూలధన లాభాలు ఉంటాయి.

## తగ్గుముఖం పడుతున్న బంగారం ధరలు..



పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం ధరలో వేగంగా హెచ్చుతగ్గులు ఉంటాయి. వాణిజ్య యుద్ధ కారణాల వల్ల బంగారం ధర హెచ్చుతగ్గులకు లోనవుతుందని నిపుణులు అంటున్నారు. అయితే, దేశీయ బులియన్ మార్కెట్లో ధరలు నిరంతరం తగ్గుతున్నాయి. బంగారం ధరల్లో ప్రతి రోజు మార్పులు చోటు చేసుకుంటూనే ఉంటాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతున్నాయి. తాజాగా జూన్ 27వ తేదీన తులం బంగారంపై స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,020 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,850 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి ధర కూడా అతి స్వల్పంగానే తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 7,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,020 ఉండగా, 22 క్యారెట్ల ధర 89,850 వద్ద ఉంది. ఇక ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,000 వద్ద కొనసాగుతోంది. ఇక ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,020 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.89,850 వద్ద ఉంది. బంగారం ధర తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో పసిడి ధరలు తగ్గి రావడమే అసలు కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా పశ్చిమ ఆసియా దేశాలలో ఉద్రిక్త పరిస్థితులు తగ్గిన అనంతరం బంగారం ధరలు తగ్గుతున్నాయి. దీనికి తోడు అమెరికాలో కూడా బంగారం ధర తగ్గుముఖం పట్టింది ఈ ప్రభావం కూడా బంగారంపై గమనించవచ్చు. బంగారం ధరలు తగ్గడానికి మరో ప్రధాన కారణం అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో పుంజుకోవడం కూడా బంగారం ధరలు తగ్గడానికి ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. పసిడి ధరలు మార్కెట్లో తగ్గుతున్న నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి ఇది కాస్త ఊరట అని చెప్పవచ్చు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం ధరలో వేగంగా హెచ్చుతగ్గులు ఉంటాయి. వాణిజ్య యుద్ధ కారణాల వల్ల బంగారం ధర హెచ్చుతగ్గులకు లోనవుతుందని నిపుణులు అంటున్నారు. అయితే, దేశీయ బులియన్ మార్కెట్లో ధరలు నిరంతరం తగ్గుతున్నాయి. ఇది కొనుగోలుదారులకు ఉపశమనం కలిగించే విషయం. అయితే, ఫ్యూచర్స్ మార్కెట్లో ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో విదేశీ మార్కెట్లలో కూడా సందడి ఉంది. భవిష్యత్తులో కూడా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని నిపుణులు అంటున్నారు.

## భారత్‌లో సంపన్నులు 55శాతం పెరగొచ్చు



భారత్‌లో ఓ వైపున పేదలు, మధ్య తరగతి ప్రజల ఆదాయాల్లో పెద్ద పురోగతి లేకపోగ.. అధిక ధరలతో ఉన్న ఆదాయాలు తరిగిపోతున్నాయి. మరోవైపు ధనవంతులు మరింత సంపన్నులు అవుతున్నారు. ఐదేండ్లలో దేశంలో సంపన్నులు రెట్టింపు కానున్నారని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఆ వివరాలు.. 2024-2029 మధ్య భారత్‌లో సంపన్నుల జనాభా 55 శాతానికి పైగా పెరుగుతుందని అంచనా. ఇది ప్రపంచ సగటు 21 శాతంతో పోల్చితే రెట్టింపు కావడం విశేషం.

2023, 2024లో భారత ఆర్థిక సంపద 10.8 శాతం పెరిగింది. ఆసియా-పసిఫిక్ సగటు 7.3 శాతంగా ఉంది. ఉత్తర అమెరికాలో సంపద పెరుగుదల 4 శాతం, పశ్చిమ ఐరోపా 5 శాతం చొప్పున నమోదయ్యింది. కాగా 2029 నాటికి ఆసియా-పసిఫిక్ ప్రాంతం వార్షిక సంపద పెరుగుదల 9 శాతంగా ఉండొచ్చు. "2024 నుంచి 2029 వరకు డాలర్ మిలియనీర్ల సంఖ్య 55 శాతానికి పైగా పెరగొచ్చని అంచనా. ముఖ్యంగా యువ పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ లీడర్లు పరిశ్రమను కొత్త పుంతలు తొక్కించనున్నారు. బలమైన ఈక్విటీ మార్కెట్ పనితీరు కారణంగా ఆర్థిక ఆస్తులు 8.1 శాతం పెరగడంతో 2024లో ఆర్థిక సంపద రికార్డు స్థాయిలో 305 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది." అని బిసిజి మేనేజింగ్ డైరెక్టర్, పార్టనర్ మయాంక్ ఝా తెలిపారు.

## 3 రోజులు రూ . ౯ ౭౦ లక్షల కోట్లు

పశ్చిమాసియా ఉద్రిక్తతలు సడలిన నేపథ్యంలో ఈక్విటీ మార్కెట్ వరుసగా మూడో రోజు కూడా ర్యాలీలో పురోగమించింది. ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడంతో పాటు మార్కెట్ దిగ్గజాలైన హెచ్‌డీఎఫసీ, రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ కౌంటర్లలో జరిగిన భారీ కొనుగోళు మార్కెట్‌ను గురువారం ఉరకలెత్తించాయి. అంతర్జాతీయ విపణిలో అదుపులోనే ఉన్న క్రూడాయిల్ ధర (బ్యారెల్ 67.80 డాలర్లు) సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. ఈ నేపథ్యంలో గురువారం సెన్సెక్స్ 1000.36 పాయింట్లు లాభపడి 83,755.87 వద్ద ముగియగా నిఫ్టీ 304.25 పాయింట్లు లాభపడి 25,549 వద్ద క్లోజైంది. మూడు వరుస సెషన్లలో సెన్సెక్స్ 1859.08 పాయింట్లు లాభపడింది. బీఎసఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ విలువ మూడు రోజుల్లో రూ.9.7 లక్షల కోట్లు పెరిగి రూ.457 లక్షల కోట్లకు చేరింది. రాబోయే రెండు, మూడు వారాల్లో ఎలక్ట్రిసిటీ ఫ్యూచర్స్ కాంట్రాక్టులు




ప్రవేశపెట్టనున్నట్లు ఎన్ఎసఈ ప్రకటించింది. విద్యుత్ కొనుగోలుదారులు, విక్రేతలు, ట్రేడర్లు, పారిశ్రామిక రంగం, రిటైలర్లు ధరల రిస్క్ తగ్గించుకోవడానికి ఈ చర్య దోహదపడుతుందని తెలిపింది. త్వరలోనే దీని ప్రారంభ తేదీని ప్రకటించనున్నట్లు ఎన్ఎసఈ పవర్ విభాగం హెడ్ హరీశ్ అహూజా తెలిపారు. అత్యంత విలువైన దేశీయ కంపెనీ అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి రూ.20 లక్షల కోట్ల మార్కెట్ విలువ గల కంపెనీగా అవతరించింది. గురువారం బీఎసఈలో ఆర్ఐఎల్ షేరు 1.90్న లాభపడి రూ.1,495.20 వద్ద స్థిరపడింది. ఎన్ఎసఈలో సైతం అదే శాతం లాభంతో రూ.1,495.30 వద్ద ముగిసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.37,837.9 కోట్లు పెరిగి రూ.20,23,375.31 కోట్లకు చేరింది. ఈ ఏడాది ఇప్పటికి రిలయన్స్ షేరు 23 శాతం లాభపడగా ఫిబ్రవరి 13వ తేదీన ఆర్ఐఎల్ తొలిసారిగా రూ.20 లక్షల కీలకమైన మైలురాయిని చేరింది. మార్కెట్ విలువపరంగా హెచ్‌డీఎఫసీ బ్యాంక్ (రూ.15,51,218.93 కోట్లు), టీసీఎస్ (రూ.12,45,219.09 కోట్లు), భారతి ఎయిర్‌టెల్ (రూ.11,4,8,518.05 కోట్లు), ఐసీఐసీఐ బ్యాంక్ (రూ.10,27,838.79 కోట్లు)తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

## అమెజాన్‌లో క్రెడిట్ కార్డులపై బంపర్ ఆఫర్లు..




భారతదేశంలో ఆన్‌లైన్ యాప్స్ ద్వారా కొనుగోళ్లు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా అమెజాన్ ఫ్లిప్‌కార్ట్ వంటి యాప్స్ ద్వారా ఆర్డర్స్ చేసే వారు పెరిగారు. గతంలో వస్తువులు ఇంటికి వస్తాయో? రావో? అనే అనుమానంతో క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్‌ను ఎంచుకునేవారు. క్రమేపి డిజిటల్ పేమెంట్స్ కూడా పెరిగాయి. దేశంలో డిజిటల్ చెల్లింపులు భారీగా పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడంతో ఎక్కువ మంది రోజువారీ అవసరాల కోసం ఆన్‌లైన్ షాపింగ్ నుంచి యుటిలిటీ బిల్లు చెల్లింపుల వరకు డిజిటల్ లావాదేవీల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో క్రెడిట్ కార్డులు చాలా మందికి ప్రాధాన్యత ఉన్న చెల్లింపు సాధనంగా మారాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డుల ఖర్చుపై గిఫ్ట్స్, ఈఎంఐ ఎంపికలు, సురక్షిత చెల్లింపులు, ప్లాట్‌ఫారమ్‌లలో ఇబ్బంది లేని లావాదేవీల కారణంగా క్రెడిట్ కార్డుల చెల్లింపులు పెరిగాయి. ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై భారీ డిస్కౌంట్లు, జీరో ఈఎంఐ ఎంపికలతో పాటు అగ్ర బ్రాండ్లపై ఆకర్షణీయమైన డీల్స్ అందిస్తుంది. అయితే వీటి కోసం ముందుగా మీరు మీ క్రెడిట్ కార్డును మీ అమెజాన్ ఖాతాకు లింక్ చేసుకోవాలి. అమెజాన్ మొబైల్ అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేసి ఆపై మీ రిజిస్టర్డ్ ఈ-మెయిల్ ఐడీ లేదా ఫోన్ నంబర్‌ను ఉపయోగించి మీ ప్రస్తుత ఖాతాలోకి లాగిన్ అవ్వాలి. మీరు కొత్త యూజర్ అయితే ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) నమోదు చేయాల్సి ఉంటుంది. ఎడమ వైపున ఉన్న మెనూను ఎంచుకుని మై అకౌంట్‌లోకి వెళ్లాలి. 'అమెజాన్ పే' విభాగం కింద 'చెల్లింపు ఎంపికలను నిర్వహించు'పై నొక్కాలి'చెల్లింపు పద్ధతిని జోడించు' ఎంచుకోవాలి. ఆపై 'క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌ను జోడించు' ఎంచుకోవాలి.మీ కార్డు వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. మీ కార్డ్ నంబర్, గడువు తేదీ, సీవీవీ, కార్డ్ హోల్డర్ పేరు నమోదు చేయాల్సి ఉంటుంది. సమాచారాన్ని సేవ్ చేయడానికి 'మీ కార్డ్‌ని జోడించు' ఎంచుకోవలి. మీ బ్యాంక్ పంపిన ఓటీపీను ఉపయోగించి ధ్రువీకరణను పూర్తి చేయాలి. అప్పుడు మీ కార్డ్ మీ అమెజాన్ ఖాతాకు సురక్షితంగా యాడ్ అవుతుంది. ఇలా యాడ్ చేయడం వల్ల ప్రతి లావాదేవీకి మీ క్రెడిట్ కార్డ్ నంబర్‌ను నమోదు చేయకుండా ఉండటానికి ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం మీ కార్డ్ వివరాలను సేవ్ చేసే ఎంపికను కూడా మీరు ఎంచుకోవచ్చు. అమెజాన్ ఎన్క్రిప్షన్ ఆధారిత వ్యవస్థలు, పేమెంట్ కార్డ్ ఇండస్ట్రీ డేటా సెక్యూరిటీ స్టాండర్డ్ సమ్మతితో సురక్షిత చెల్లింపులను నిర్ధారిస్తుంది. వినియోగదారులు సురక్షితమైన నెట్‌వర్క్‌ల ద్వారా మాత్రమే కార్డులను జోడించాలని, ఓటీపీలు లేదా సీవీవీలు వంటి సున్నితమైన వివరాలను ఎప్పుడూ పంచుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఈ యాప్ ద్వారా మల్టీ క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను నిల్వ చేయడానికి అనుమతిస్తుంది.

## వడ్డీ రేట్లను వెంటనే తగ్గించండి



తగ్గిన రెపో రేటుకు అనుగుణంగా బ్యాంకులన్నీ తమ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కోరింది. ఈ నెల 6న జరిగిన ద్వైమాసిక ద్రవ్య పరపతి సమీక్షలో ఆర్‌బీఐ కీలక రెపో రేటును ఆరు శాతం నుంచి 5.5 శాతానికి కుదించింది. ఈ నేపథ్యంలో తగ్గించిన రెపో రేటు స్థాయిలోనే బ్యాంకులు వెంటనే తమ రుణాలపై వసూలు చేసే వడ్డీ రేట్లు తగ్గించాలని గురువారం వెలువడిన జూన్ నెల ఆర్‌బీఐ బులెటిన్‌లో ప్రచురితమైన ఒక వ్యాసంలో ఆర్థికవేత్తలు సూచించించారు. బ్యాంకులు ఆర్‌బీఐ వద్ద హామీగా ఉంచాల్సిన నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)నీ ఆర్‌బీఐ ఈ నెల 6న నాలుగు నుంచి మూడు శాతానికి కుదించింది. దీంతో ఈ ఏడాది చివరికల్లా బ్యాంకులకు రూ.2.5 లక్షల కోట్ల నిధులు అదనంగా అందుబాటులోకి రానున్నాయి. ఇవన్నీ బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించేందుకు అనువైన పరిస్థితులేనేని ఆ బులెటిన్ పేర్కొంది. పరోక్ష మొట్టికాయ: రెపో రేటు తగ్గించిన కొద్ది రోజులకే ఎస్‌బీఐ, బీఓబీ, హెచ్‌డీఎఫసీ బ్యాంక్‌తో పాటు అనేక బ్యాంకులు తమ రుణాలపై వడ్డీ రేట్లను అర శాతం (0.5్న) తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. ఇంకా కొన్ని బ్యాంకులు ఈ తగ్గింపును తమ రుణ ఖాతాదారులకు బదిలీ చేసేందుకు మీనమేషాలు లెక్కబెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ తాజా బులెటిన్ ఆ బ్యాంకులను సుతిమెత్తగా హెచ్చరించిందని భావిస్తున్నారు.

# జాతీయం – అంతర్జాతీయం

## ఆమె సంపాదిస్తున్నా భరణం ఇవ్వాల్సిందే

## బాంబే హైకోర్టు స్పష్టీకరణ



ముంబయి : భార్య సంపాదిస్తున్నా భర్త ఆమెకు భరణం ఇవ్వాల్సిందేనని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. ఒక మహిళ సంపాదిస్తు న్నందున, ఆమె తన జీవన ప్రమాణాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నందున, భర్త నుంచి ఆర్థిక సాయం పొందకుండా ఉ ండకూడదని తీర్పునిచ్చింది. జూన్ 18న జస్టిస్ మంజూషా దేశ్ పాండేతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును.. గురువారం అందుబాటులో ఉన్న కాపీ ప్రకారం బాంబే హైకోర్టు వెల్లడించింది. భర్త నుంచి విడిపోవడానికి ముందు భార్య అలవాటు పడిన జీవన ప్రమాణాలను పొందేందుకు అర్హురాలని పేర్కొంది. తన భార్యకు నెలకు రూ.15,000 భరణం చెల్లించాలని ఆదేశిస్తూ 2023 ఆగస్టున.. కుటుంబ కోర్టు ఉ త్తర్వులను సవాలు చేస్తూ ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. తన భార్య నెలకు రూ.25,000 కంటే ఎక్కువ సంపాదిస్తోందని, తన నుంచి 'అధిక' భరణం కోరలేదని ఆ వ్యక్తి పిటిషన్‌లో పేర్కొన్నాడు. తన నెలవారీ సంపాదన తన భార్యకు నెలకు రూ.15,000 భరణం ఇచ్చేంత ఎక్కువగా లేదని తెలిపాడు. అనారోగ్యంతో ఉన్న తన తల్లిదండ్రులను తాను చూసుకోవాల్సి వుందని పేర్కొన్నాడు. అయితే ఆ వ్యక్తి తక్కువ సంపాదిస్తున్నాడనే వాదనను అతని భార్య తోసిపుచ్చింది. అతను నెలకు రూ.లక్ష కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడని ఆమె పేర్కొంది. భార్య సంపాదిస్తున్నప్పటికీ, ఆమె ఉద్యోగం కోసం రోజూ చాలా దూరం ప్రయాణించాల్సి వస్తున్నందున ఆ ఆదాయం ఆమె పోషణకు సరిపోదని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అంత తక్కువ ఆదాయంతో ఆమె మంచి జీవనం గడిపే స్థితిలో లేదని హైకోర్టు పేర్కొంది. భార్య సంపాదిస్తున్నందున, ఆమె భర్త నివాసంలో అలవాటుపడిన జీవన ప్రమాణాలను పొందేందుకు ఆమె భర్త నుంచి మద్దతును కోల్పోకూడదని జస్టిస్ దేశ్‌పాండే పేర్కొన్నారు. భార్య కంటే అతను ఎక్కువ సంపాదిస్తాడని, ఎటువంటి ఆర్థిక బాధ్యతలు లేవని కోర్టు పేర్కొంది.

ఆ మహిళ ప్రస్తుతం తన తల్లిదండ్రులు, సోదరుడితో నివసిస్తున్నప్పటికీ, వారందరికీ అసౌకర్యం, ఆర్థిక ఇబ్బందులు కలిగించే అవకాశం ఉన్నందున, అలాగే కొనసాగించలేమని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అతని తండ్రికి నెలకు రూ. 28,000 పెన్షన్ వస్తున్నందున వారు ఆ వ్యక్తిపై ఆధారపడటం లేదని తెలిపింది. స్త్రీ, పురుషుల ఆదాయంలో భారీ వ్యత్యాసం ఉందనీ, దీనిని పోల్చలేమని పేర్కొంటూ కుటుంబ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసేందుకు బాంబే హైకోర్టు నిరాకరించింది.

## అత్యున్నతమైనది రాజ్యాంగమే



ముంబయి: దేశంలో పార్లమెంటే సుప్రీం అని చాలామంది భావిస్తుంటారనీ, కానీ తన దృష్టిలో రాజ్యాంగమే అత్యున్న తమైనదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. రాజ్యాంగం పరిధిలోనే భారత ప్రజాస్వామిక వ్యవస్థకు చెందిన శాసన, న్యాయ, కార్యనిర్వాహక శాఖలు పని చేస్తాయన్నారు. రాజ్యాంగంలో సవరణలు చేసే అధికారం పార్లమెంటుకు ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని పార్లమెంటు మార్చలేదని చెప్పారు. ఈ మేరకు సుప్రీంకోర్టు గతంలో ఒక తీర్పు ఇచ్చిన విషయాన్ని సీజేఐ గుర్తు చేశారు. గత నెలలోనే భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన సీజేఐ గవాయ్‌ను మహారాష్ట్రలోని అమరావతి బార్ అసోసియేషన్ సత్కరించింది. ఈ కార్యక్రమంలో సీజేఐ బీఆర్ గవాయ్ ప్రసంగిస్తూ న్యాయమూ ర్తుల పనితీరు, తన లా కెరీర్‌తో ముడిపడిన పలు కీలక విషయాలను వివరించారు. అధికారంతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయనే విషయాన్ని జడ్జీలు గుర్తుంచు కోవాలని సీజేఐ అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులను వెలువరించినంత మాత్రాన ఒక జడ్జీ స్వతంత్రుడు కాలేదని ఆయన చెప్పారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలను కాపాడాల్సిన బాధ్యత న్యాయమూర్తులపైనే ఉంటుందని అన్నారు. ప్రజలు ఏమనుకుం టారు అనే దాని ఆధారంగా జడ్జీలు తీర్పులను ఇవ్వకూడదన్నారు. రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కుల భావనకు అనుగుణంగా స్వతంత్రంగా తీర్పులను వెలువరించాలని జడ్జీలకు సీజేఐ బీఆర్ గవాయ్ సూచించారు. తాను ఇప్పటివరకు ఇచ్చిన తీర్పులన్నీ ఇదే కోణంలో ఉంటాయన్నారు. ప్రజలపై బుల్డోజర్ చర్యలకు వ్యతిరేకంగా తాను తీర్పు ఇచ్చానని, నిలువ నీడ పొందే ప్రజా హక్కునే పరమావధిగా పరిగణించానని సీజేఐ తెలిపారు.

## పాక్‌కు కీలక సమాచారం లీక్

## నేవీ ఉద్యోగి అరెస్ట్



భారత రక్షణ వ్యవస్థకు సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్థాన్‌కు రహస్యంగా చేరవేస్తున్న ఓ నేవీ ఉద్యోగి పోలీసులకు చిక్కాడు. ఢిల్లీ లోని నేవల్ హెడ్ క్వార్టర్స్‌లో క్లర్క్‌గా పనిచేస్తున్న హర్యానాకు చెందిన విశాల్ యాదవ్‌ను రాజస్థాన్ సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. కొన్ని సంవత్సరాలుగా అతడు పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ సంస్థ ఐఎస్ఐకి కీలక సమాచారం చేరవేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. విశాల్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా పాక్ హ్యాండ్లర్‌తో సంప్రదింపులు కొనసాగించే వాడిగా గుర్తించారు. ప్రియాశర్మ అనే పేరు ఉపయోగించి ఆ పాక్ మహిళా హ్యాండ్లర్ తాను భారతీయురాలినని నమ్మించి, అతడికి డబ్బు ఆశ చూపి , భారత నౌకాదళానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని రాబట్టిందని తెలిపారు. అతని ఫోన్‌ను పరిశీలించిన తర్వాత నేవీతోపాటు ఇతర రక్షణ విభాగాల కీలక సమాచారం లీక్ చేసినట్టు వెల్లడైంది. ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమాచారం కూడా పాకిస్థాన్‌కు చేరవేసినట్టు గుర్తించారు. ఈ సమాచారం అందించినందుకు నిందితునికి రూ. 50 వేలు ముట్టిందని సిఐడీ ఐజీ గుప్తా పేర్కొన్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై డబ్బులు కోల్పోయిన అతను, ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి ఈ చర్యలకు పాల్పడినట్టు సీఐడీ అధికారులు పేర్కొన్నారు. క్రిప్టో కరెన్సీ వాలెట్‌లు, బ్యాంకు ఖాతాల ద్వారా డబ్బులు స్వీకరించినట్టు ఆధారాలు లభించాయని సీఐడీ ఐజీ విష్ణుకాంత్ గుప్తా తెలిపారు. మొదట్లో యాదవ్ తక్కువ గ్రేడ్ సమాచారం అందించినందుకు రూ. 5000 నుంచి రూ. 6000 వరకు ముట్టజెపేవారని, ఇంకా విలువైన సమాచారం అందించాలని పాకిస్థాన్ హ్యాండ్లర్ ప్రోత్సహించడంతో రక్షణ శాఖకు చెందిన కీలక సమాచారాన్ని అందించడం ప్రారంభించాడని పోలీసులు పేర్కొన్నారు. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ సంస్థలు అత్యంత ఆధునిక పద్ధతులను ఉపయోగించి భారత రక్షణశాఖ సంబంధించిన కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారని, అలాంటి వ్యవహారాల పట్ల మనం అప్రమత్తంగా గమనించాల్సి ఉందని గుప్తా సూచించారు. ఈ గూఢచర్యంలో మరెవరైనా ఉన్నారా అన్న కోణంలో దర్యాప్తు సాగుతోంది.

## హిందీ ఏ భారతీయ భాషకూ వ్యతిరేకి కాదు



హిందీ ఏ భారతీయ భాషకు వ్యతిరేకం కాదని, అది అన్ని భారతీయ భాషలకు స్నేహితుడిలాంటిదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అంతేకాదు దేశంలో ఏ విదేశీ భాషపై వ్యతిరేకత ఉండరాదని కూడా ఆయన అన్నారు. గురువారం ఇక్కడ కేంద్ర ప్రభుత్వ అధికార బాషా విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో అమిత్ షా మట్లాడుతూ, స్థానిక భాషలో వైద్య, ఇంజనీరింగ్ విద్యను బోధించడానికి చొరవ తీసుకోవాలని అన్ని రాష్ట్రప్రభుత్వాలను కోరారు. పరిపాలనా వ్యవహారాలను నిర్వహించడానికి భారతీయ భాషలను ఉ పయోగించడంలో రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుందని కూడా ఆయన చెప్పారు.' హిందీ ఏ భారతీయ భాషకు వ్యతిరేకం కాదని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నా. అది అన్ని భారతీయ భాషలకు స్నేహితుడిలాంటిది' అని అమిత్ షా చెప్పారు. హిందీ, ఇతర భారతీయ భాషలు కలిసి భాతీయ సంస్కృతి ప్రతిష్ఠను దాని లక్ష్యానికి తీసుకెళతాయని అన్నారు. ప్రతిఒక్కరు కూడా బానిక మనస్తత్వంనుంచి బయటపడాలని, ఒక వ్యక్తి తన సొంత భాషను గొప్పదిగా భావించనంతవరకు లేదా,తన భాషలోతన భావాలను వ్యక్తం చేయనంతవరకు ఆ వ్యక్తి బానిస మనస్తత్వంనుంచి బయటపడలేడని కూడా ఆయన అన్నారు' ఏ భాషనూ వ్యతిరేకించరాదు. అలాగే ఏ విదేశీ భాషనూ వ్యతిరేకించరాదు. అయితే తమ సొంత భాషను గొప్పదిగా చెప్పుకోవాలనే కోరిక ప్రతిఒక్కరిలో ఉండాలి. తన సొంత భాషలో మాట్లాడాలనే కోరిక ఉన్నప్పుడే తన సొంత భాష గురించి ఆలోచించాలనే కోరిక ఉంటుంది' అని హోంమంత్రి అన్నారు. దేశానికి సంబంధించినంతవరకు భాష కేవలం సంభాషించుకునే సాధనం మాత్ర మే కాదని, అది దేశానికి ఆత్మవంటిదని అన్నారు. 'భారతీయ భాషలన్నిటినీసజీవంగా ఉ ంచడంతో పాటుగా వాటిని పరిపుష్టం చేయడం ముఖ్యం. రాబోయే రోజుల్లో అన్ని భారతీయ బాషల కోసం ముఖ్యంగా అధికార భాష కోసం మనం అన్నిప్రయత్నాలు చేయాలి' అని అన్నారు.

## ఇజ్రాయిల్ దాడుల్లో 90 మంది పాలస్తీనియన్లు మృతి

ఇజ్రాయిల్ గురువారం జరిపిన దాడుల వల్ల గాజాలో 14 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. గడచిన 24 గంటల్లో 90 మంది మృతి చెందినట్టు గాజా ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఇజ్రాయిల్ గాజాతోనే కాకుండా పొరుగు దేశాలను కూడా ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తోంది. తాజాగా వెస్ట్ బ్యాంక్‌లోని రామల్లాకు ఈశాన్యంగా ఉన్న కాఫర్ మాలెక్‌పై జరిపిన దాడిలో ముగ్గురు మృతి చెందారు.మెక్సికోలో కాల్పులు.. 12 మంది మృతి. మెక్సికోలో మరోసారి కాల్పులు చోటు చేసుకున్నాయి. గ్వానాజువాటలోని ఇరాపువాటో నగరంలో స్ట్రీట్ ఫెస్టివల్‌పై ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో 12 మంద్రి మృతి చెందారు. మరో 20 మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలో రాత్రివేళ కొందరు వ్యక్తులు ఓ స్ట్రీట్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్నవారంతా డ్రమ్స్ వాయిస్తూ డ్యాన్స్ చేస్తూ ఉండగా.. గుర్తు తెలియని దుండగుడు అక్కడి వచ్చి వారిపై ఒక్కసారిగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో 12 మంది మృతి చెందగా.. 20 మంది గాయపడ్డారని తెలిపారు. ఈ ఘటనను మెక్సికన్ అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ తీవ్రంగా ఖండించారు. దీనిపై దర్యాప్తుకు ఆదేశించారు. గత నెలలో, గ్వానాజువాటోలోని శాన్ బార్టోలో డి బెర్రియోస్‌లో కాథలిక్ చర్చి నిర్వహించిన పార్టీని లక్ష్యంగా చేసుకుని జరిగిన కాల్పుల్లో ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

## కెన్యా ఆందోళనల్లో ఎనిమిది మంది మృతి

బుధవారం కెన్యా వీధుల్లో జరిగిన నిరసన ప్రదర్శనల్లో 8 మంది మృతి చెందారు. 400 మందికి పైగా గాయాలయ్యాయి. ఈ విషయాన్ని కెన్యా జాతీయ మానవ హక్కుల కమిషన్ (కెఎన్‌సిహెచ్‌ఆర్) వెల్లడించింది. గతేడాది జూన్ 25న కెన్యా అధ్యక్షుడు విలియం రూటో ప్రజలపై మరిన్ని ఆర్థికభారాలు మోపే విధంగా బిల్లును తెచ్చారు. ప్రజలపై విపరీతంగా పన్నులు మోపే ఈ బిల్లుకి వ్యతిరేకంగా ప్రజలందరూ నిరసనలకు దిగారు. ఈ నిరసనల్లో 39 మంది మృతి చెందారు. 360 మంది గాయాలపాలయ్యారు. గతేడాది జరిగిన రోజును స్మరించుకోవడానికి ప్రజలు జూన్ 25 బుధవారం వీధుల్లోకొచ్చి నిరసన చేశారు. నిరసనకారుల్ని అదుపు చేయడానికి పోలీసులు జలఫిరంగులను, భాష్పవాయువును ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ముళ్ల కంచెలతో బారికేడ్లను ఏర్పాటు చేశారు. పార్లమెంటుకు వెళ్లే మార్గాలన్నీ బ్లాక్ చేశారు. ఈ ఆందోళనల్లో ఎక్కువగా యువకులే పాల్గొన్నారు. యువకుల ఆందోళనలతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆందోళనల్లో పాల్గొన్నవారిలో ఎనిమిది మృతి చెందారు. ఈ ఆందోళనల్లో పోలీసు అధికారులు, జర్నలిస్టులకు తీవ్ర గాయాలయ్యాయి.

## 30 దేశాలపై అమెరికా దాడులు చిట్టాను విడుదల చేసిన చైనా ఎంబసీ

మాస్కో : ప్రపంచానికి అసలైన ముప్పు అమెరికానే అని మాస్కోలో చైనా ఎంబసి విమర్శించింది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ చేసిన దాడిని పశ్చిమ దేశాలు, అంతర్జాతీయ మీడియా తీవ్రంగా ఖండిస్తున్నాయని కానీ అదేసమయంలో అమెరికా గత చరిత్రను అందరూ పూర్తిగా విస్మరిస్తున్నారని పేర్కొంది. రెండో ప్రపంచయుద్ధ కాలం నుండి అమెరికా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలపై జరిపిన బాంబు దాడుల జాబితాను చైనా ఎంబసీ విడుదల చేసింది. మానవ హక్కులు, అంతర్జాతీయ చట్టాలు, అంతర్జాతీయ భద్రత వంటి విషయాల్లో అమెరికా, పశ్చిమ దేశాలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను బహిర్గతం చేస్తూ ఈ జాబితాను ప్రచురించారు. అమెరికా దాదాపు 30 దేశాలపై దాడులు జరిపింది. అమెరికా దాడులతో కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయని, అమెరికాపై పశ్చిమ దేశాల సమాజం ఎన్నడైనా ఆగ్రహావేశాలను వ్యక్తం చేసిందా?, అమెరికాకు వ్యతిరేకంగా గట్టిగా తన వాణిని వినిపించిందా ?, అమెరికాపై ఒక్కసారైనా ఎవరైనా ఆంక్షలు విధించారా?.. అని ప్రశ్నించింది. 'అంతర్జాతీయ సమాజం అని మనం పిలుచుకునే ఈ ప్రపంచ వ్యవస్థ మౌన ప్రేక్షకురాలిలా చూస్తూ వుండిపోయిందని పేర్కొంది. మరోవైపు అమెరికా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై బందిపోట్ల మాదిరి దాడులు చేస్తూ వారి కలలను భయానకమైన పీడకలలుగా మారుస్తోంది. అయినా ఎలాంటి ఖండనలు లేవు, ఎలాంటి మందలింపులు లేవు, అసలు ఏ రకమైనా ఆగ్రహం లేదు. పిరికి, సిగ్గులేని, కపట ప్రపంచపు మనస్సాక్షి ఇది' అని పేర్కొంది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ ప్రతీకార చర్యగా దాడి చేయగానే అమెరికా దాని మిత్రపక్షాలు ఇరాన్‌ను ప్రపంచ ముప్పుగా పేర్కొంటున్నాయి.

ఇటువంటి పరిస్థితుల్లో అసలు ప్రపంచదానికి నిజమైన ముప్పు ఎవరో గుర్తు చేయడానికి చైనా ఎంబసీ ఈ జాబితాను విడుదల చేసింది. అమెరికా చరిత్ర, వర్తమానాన్ని చూస్తే అన్నీ మానవ హక్కుల ఉల్లంఘనలే, అంతర్జాతీయ దురాక్రమణలేనని అందువల్ల నైతికత గురించి మాట్లాడే అర్హత అమెరికాకు లేదని చైనా స్పష్టం చేసింది.



## నెతన్యాహూపై అవినీతి కేసులు రద్దు చేయండి

ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'యుద్ధవీరుడు'గా కొనియాడారు. ఆయనపై నమోదైన అవినీతి కేసుల విచారణను రద్దు చేయాలని ఇజ్రాయిల్‌ను కోరారు. తప్పు చేయకపోయినా నెతన్యాహూను ఈ కేసు మంత్రగత్తెలా వెంటాడుతోందని ఆరోపించారు. ముడుపులు, మోసం, నమ్మకద్రోహం ఆరోపణలపై నెతన్యాహూపై 2019లో ఇజ్రాయిల్‌లో కేసు నమోదైంది. ఈ కేసు విచారణను తక్షణమే రద్దు చేయాలని, నెతన్యాహూకు క్షమాభిక్ష ప్రసాదించాలని ట్రంప్ సూచించారు. ఇజ్రాయిల్ కోసం ఎంతో చేసిన గొప్ప హీరో అంటూ నెతన్యాహూను ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. నెతన్యాహూ సోమవారం న్యాయస్థానంలో హాజరు కావాల్సి ఉన్నదని తనకు తెలిసిందని ట్రంప్ తన ట్రూత్ సామాజిక వేదికలో పేర్కొన్నారు. 'దేశానికి ఎంతో సేవ చేసిన నెతన్యాహూను మంత్రగత్తెలా వేటాడడం నాకు నమ్మశక్యంగా లేదు' అని ట్రంప్ తెలిపారు. మూడు క్రిమినల్ కేసులకు సంబంధించి నెతన్యాహూపై 2020లో విచారణ ప్రారంభమైంది. తనపై వచ్చిన ఆరోపణలను నెతన్యాహూ తోసిపుచ్చుతూ తానేమీ తప్పు చేయలేదని వాదించారు. టెల్ అవీవ్ కోర్టులో నెతన్యాహూ క్రాస్–ఎగ్జామినేషన్ ఈ నెల 3న ప్రారంభమైందని, విచారణ పూర్తి కావడానికి సంవత్సర కాలం పట్టవచ్చునని ఇజ్రాయిల్ మీడియా తెలియజేసింది. నెతన్యాహూకు క్షమాభిక్ష ప్రసాదించే అధికారం ఇజ్రాయిల్ ప్రధాని ఐసాక్ హర్‌జాగ్‌కు ఉంది. అయితే ఆ ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం పరిశీలనలో లేదని మీడియా వార్తలు చెబుతున్నాయి. అలాంటి అభ్యర్థనలేవీ తనకు అందలేదని హర్‌జాగ్ కూడా స్పష్టం చేశారు. 'ఇజ్రాయిల్‌ను రక్షించింది అమెరికాయే. ఇప్పుడు బిబి నెతన్యాహూను రక్షించబోయేది కూడా అమెరికాయే' అని ట్రంప్ తన పోస్టులో చెప్పుకొచ్చారు. ఇజ్రాయిల్ నేతను ట్రంప్ 'బిబి నెతన్యాహూ' అని పిలుస్తుంటారు. కాగా నెతన్యాహూపై వచ్చిన ఆరోపణల కేసులను ట్రంప్ లేదా అమెరికా ప్రభుత్వం ఎలా అడ్డుకుంటుందో తెలియడం లేదు.

## అమెరికాను గట్టి దెబ్బకొట్టాం దాడులతో వాళ్లు సాధించిందేం లేదు



కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా ఖమేనీ గురువారం తొలిసారిగా బహిరంగ ప్రకటన చేశారు. అమెరికాను గట్టి దెబ్బ కొట్టామని చెప్పారు. మధ్యప్రాచ్యంలో అమెరికాకు చెందిన ప్రధాన అల్–ఉదైద్ వైమానిక స్థావరంపై తాము జరిపిన దాడిని ప్రస్తావించారు. ఈ దాడిని అమెరికాకు చెంపపెట్టుగా ఖమేనీ అభివర్ణించారు. ఖమేనీ ప్రకటనను, ఆయన ప్రసంగాన్ని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసింది. 'అమెరికాను గట్టి దెబ్బ కొట్టాం. ఈ ప్రాంతంలోని కీలక అమెరికా స్థావ రాల్లో ఒకటైన ప్రధాన అల్–ఉదైద్ వైమానిక స్థావ రంపై దాడి చేశాం. దానిని భారీగా నష్టపరిచాం' అని ఖమేనీ తెలియజేశారు. అమెరికా కీలక కేంద్రాల జాడను పసిగట్టామని, అవసరమనుకున్నప్పుడు వాటిపై దాడి చేసే సామర్థ్యం తమకు ఉన్నదని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు పునరావృతం కావచ్చునని స్పష్టం చేశారు. శత్రువు దూకుడుగా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అమెరికాకు ఎన్నటికీ లొంగబోమని ఖమేనీ తన ప్రకటన, ప్రసంగంలో తేల్చి చెప్పారు. తమతో సాగించిన యుద్ధం నుంచి అమెరికా పొందింది ఏమీ లేదని వ్యాఖ్యానించారు. అమెరికా దాడుల కారణంగా ఇరాన్ అణు కేంద్రాలకు పెద్దగా నష్టం జరగలేదని చెప్పారు. వివాదంలో వాషింగ్టన్ జోక్యం సమర్థవంతంగా లేదంటూ అమెరికాపై యుద్ధంలో విజయం సాధించినందుకు ఇరాన్‌ను అభి నందించారు. 'అమెరికాపై విజయం సాధిం చినందుకు ప్రియతమ ఇరాన్‌కు అభినందనలు. తాను జోక్యం చేసుకోకపోతే యూదుల పాలన పూర్తిగా ధ్వంసమవుతుందని భావించినందునే అమెరికా నేరుగా యుద్ధంలోకి దిగింది. యూదు ప్రభుత్వాన్ని కాపాడే ఉద్దేశంతో యుద్ధంలో ప్రవేశించినప్పటికీ అమెరికా సాధించిందేమీ లేదు' అని తెలిపారు. కలకలం, వాదనలతో యుదుల పాలన ఇరాన్ పాదాల కింద పడి నలిగిపోయిందని ఖమేనీ చెప్పార.

## వియత్నాంలో నేరం శిక్షల కొత్త చట్టం

వియత్నాంలో సరికొత్త నేరం శిక్ష చట్టం అమలులోకి వచ్చింది. చట్ట సంస్కరణలలో భాగంగా ఎవరైనా ఎనిమిది రకాల ననేరాలు చేసినా ఎటువంటి శిక్షలకు గురి కాకుండా ఉండొచ్చు. ఈ క్రమంలోనే దేశంలోని అత్యంత పేరు మోసిన రియల్ ఎస్టేట్ మహిళా దిగ్గజం, వ్యాపారవేత్త ట్రూంగ్ మై లాన్ మరణశిక్ష అమలు నుంచి తప్పించుకున్నారు. వియత్నాంలో జరిగిన అతి భారీ ఆర్థిక మోసాల కేసు విచారణ తరువాతి మరణశిక్ష నుంచి ఆయన బయటపడ్డారు. దేశంలో తీసుకువచ్చిన చట్టపరమైన మార్పుల ప్రకారం ఎనిమిది నేరాలు అంటే ఎన్నికైన ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసే యత్నాలు , ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం, నకిలీ ఔషధాల తయారీ విక్రయాలు , యుద్ధాలు రెచ్చగొట్టడం , వేగుచర్యలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, లంచాలు తీసుకోవడం, కల్లోల సృష్టి చర్యలకు దిగిన వారికి మరణశిక్ష ఉండదు. ఈ కీలక సంస్కరణల బిల్లుకు పార్లమెంట్ బుధవారం ఆమోదం తెలిపింది. అక్రమ ఆర్థిక లావాదేవీల కేసులో మరణశిక్ష పడ్డ తమ క్లయింట్ కూడా ఈ శిక్ష నుంచి మినహాయింపు పొందేందుకు వీలేర్పడిందని ఆమె తరఫు న్యాయవాది గురువారం తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## అవిసెలు మహిళలకు ఒక దివ్యౌషధం



మీ రోజువారీ ఆహారంలో అవిసె గింజలనే చేర్చుకుంటే ఎన్నో లాభాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలలో హార్మోన్ల మార్పులు ఒకటి.అవిసె గింజలు ఇటీవలి కాలంలో అత్యంత ప్రాచుర్యం పొందిన విత్తనాలలో ఒకటి. అవి ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. చాలా మంది జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవిసె గింజలను తింటారు. మహిళలు తమ ఆహారంలో ఒక టేబుల్ స్పూన్ అవిసె గింజలను క్రమం తప్పకుండా చేర్చుకోవాల్సిన అవసరం గురించి డైటీషియన్ రిచా దోషి ఏమి చెబుతున్నారో చూద్దాం. హార్మోన్ల మార్పులు మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలలో ఒకటి. ఇది మీలో క్రమరహిత పీరియడ్స్, మూడ్ స్వింగ్స్, రోజువారీ కార్యకలాపాలతో సహా సమస్యలను కలిగిస్తుంది. అవిసె గింజలు లిగ్నాన్‌లను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే మొక్కల ఆధారిత సమ్మేళనాలు. రిచా ప్రకారం.. అవిసె గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుంది. ఇది క్రమరహిత ఋతు చక్రాలకు సహాయపడుతుంది. మరొక కారణం గుండెకు సంబంధించినది. అవిసె గింజలు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. అవిసె గింజల్లో ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఈ రెండూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అందుకే మీ ఆహారంలో అవిసె గింజలను జోడించడానికి సంకోచించకండి. ముఖ్యంగా ఋతు చక్రాల సమయంలో హార్మోన్ల మార్పుల వల్ల స్త్రీలలో జీర్ణ సమస్యలు సర్వసాధారణం. అవిసె గింజలు కరిగే, కరగని ఫైబర్ సహజ మూలం. ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక గొప్ప మార్గం. మలబద్ధకాన్ని తగ్గించడానికి, మీ జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేయడానికి మీ ఆహారంలో ఒక టేబుల్ స్పూన్ అవిసె గింజలను చేర్చుకోవడం మర్చిపోవద్దు.

## గర్భధారణ సమయంలో అధికరక్తపోటుకు సంకేతాలివే!



అమ్మ అవ్వడం దేవుడిచ్చిన గొప్ప వరం. ప్రతి మహిళ జీవితంలో తాను తల్లిని కాబోతున్నాను అని తెలిస్తే అది ఆమెకు వెయ్యిరేట్ల ఆనందాన్నీన ఇస్తుంది. అయితే ప్రెగ్నెంట్ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని చెబుతుంటారు. ఇందుకంటే ఇది శరీరంలో అనేక మార్పులను తీసుకొస్తుంది. మరీ ముఖ్యంగా ఈ సమయంలో చాలా మందిని అధికరక్తపోటు ప్రభావితం చేస్తుంది. విపరీతమైన తలనొప్పి.. తల నొప్పి అనేది విపరీతంగా ఉన్నప్పుడు ముఖ్యంగా అది గర్భాధారణ సమయంలోనే ఎక్కువ వస్తున్నప్పుడు తప్పకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలంట. ప్రెగ్నెంట్ ఉమెన్స్ సరిగ్గా విశ్రాంతి తీసుకోకపోవడం వలన ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంటుందంట. అయితే మరీ తీవ్రతరం అయితే అధిక రక్తపోటుకు హెచ్చరిక కావచ్చు. అందుకే తప్పకుండా ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. మూత్ర విసర్జనలో ఇబ్బంది లేదా మూత్ర విసర్జన చేయకపోవడం అనేది అధిక రక్తపోటు సమస్యలలో ఒకటిగా చెప్పవచ్చు. ఇది మూత్రపిండాలపై దాని ప్రభావం చూపుతుంది. రక్తం నుండి వ్యర్థాలను ఫిల్టర్ చేసే చిన్న రక్త నాళాలను రక్తపోటు దెబ్బతీసినప్పుడు మూత్రపిండాలు ప్రభావితమవుతాయి. ఈ క్రమంలో మూత్ర విసర్జన సమయంలో ఇబ్బందులు తలెత్తుతుంటాయి. అయితే గర్భిణీ స్త్రీలు సాధారణం కంటే చాలా తక్కువగా మూత్ర విసర్జన చేస్తున్నట్లు గమనించినప్పుడు లేదా ఆమె మూత్రం నురుగుగా కనిపిస్తే వీరు మూత్ర పిండాల సమస్యతో బాధపడుతున్నట్లే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. గర్భధారణ సమయంలో పాదాలు, చీలమండలలో తేలికపాటి వాపు రావాడం అనేది సహజం. కానీ ఇది అందిరిలో కనిపించదు. కొంత మందిలో ఈ సమస్య అధికంగా ఉంటుంది. అయితే పాదాలు, చీలమండలు, ముఖం, చేతులు అకస్మాత్తుగా వాపు రావడం అనేది రోజు రోజుకు ఎక్కువ అవుతే అది పెద్ద సమస్యనేనంట. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలలో రాత్రి విశ్రాంతి తీసుకొనే సమయంలో ఈ వాపు ఎక్కువగా ఉండటం, లేదా రెండు మూడు రోజుల్లోనే ముఖంపై పెదవుల చుట్టూ, చేతులు చాలా ఎక్కువగా ఉబ్బి, బిగుతుగా ఉంటే ఇది రక్తపోటు సంకేతం అంట. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా ఛాతీ బిగుతుగా అనిపించడం కూడా రక్తపోటు సంకేతం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కొంత మంది గర్భధారణ సమయంలో వేగంగా బరువు పెరిగిపోతారు. దీంతో వారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తవచ్చు. ఇది సాధారణం. అయితే ఎలాంటి బరువు ఎక్కువ లేకపోయినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, లేదా ఛాతి బిగుతుగా అనిపిస్తే తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలంట. ప్రెగ్నెంట్ సమయంలో వాంతులు, వికారం అనేది చాలా కామన్. మరీ ముఖ్యంగా గర్భం ధరించిన మూడు నెలల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అయితే కొన్ని సార్లు మార్నింగ్ సిక్నెస్ లా కాకుండా, రోజు రోజుకు ఈ సమస్య అనేది విపరీతంగా పెరిగితే ఇది రక్తపోటుకు కారణం అవుతుందంట.


అందుకే ఇలాంటి సమస్యలు ఉన్న వారు తప్పకుండా వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం

## రక్తం దానం చేయడం మంచిదేనా?



అన్నదానం, రక్తదానం చేయడం చాలా మంచిదని మన పెద్దలు, పూర్వీకులు చెబుతుంటారు. అందుకే కనీసం ప్రతి వ్యక్తి తమ జీవితంలో ఒక్కసారైనా రక్తదానం చేయాలంటారు. అయితే కొంత మంది రక్తదానం చేయకూడదు, దీని వలన మీరు మరింత బలహీనం అవుతారని చెప్తుంటారు. మరి అసలు రక్తదానం చేయడం మంచిదా? చేయక పోవడం మంచిదా అనే అనుమానం చాలా మందిలో కలుగుతుంది. అన్నదానం, రక్తదానం చేయడం చాలా మంచిదని మన పెద్దలు, పూర్వీకులు చెబుతుంటారు. అందుకే కనీసం ప్రతి వ్యక్తి తమ జీవితంలో ఒక్కసారైనా రక్తదానం చేయాలంటారు. అయితే కొంత మంది రక్తదానం చేయకూడదు, దీని వలన మీరు మరింత బలహీనం అవుతారని చెప్తుంటారు. మరి అసలు రక్తదానం చేయడం మంచిదా? చేయక పోవడం మంచిదా అనే అనుమానం చాలా మందిలో కలుగుతుంది. ఎవరికైనా పెద్ద సమస్య వచ్చి రక్తం అవసరమైనది అనిపించినప్పుడు చాలా మంది రక్తదానం చేస్తుంటారు. ఏ వృత్తిలో ఉన్న వారైనా, ధనవంతులైనా, పేదవారైనా సరే రక్తం దానం చేసి ఆ వ్యక్తికి పునర్జన్మనిస్తారు. అయితే కొన్నిసార్లు కొంత మందిలో కొన్ని రకాల ఆలోచనలు చుట్టుముడుతుంటాయి. అసలు రక్తదానం చేయడం మంచిదేనా? దీని వలన నేను ఏదైనా సమస్యల్లో చిక్కుకుంటానా? అనే అపోహలు ఉంటాయి. కానీ వీటిని కొట్టి పారేస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే? ఆరోగ్యవంతులైన వారు ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుంటే నెలకు మూడు నుంచి నాలుగు సార్లు 350 ఎమ్ఎల్ రక్తం దానం చేయవచ్చునంట. ఇది వారి ఆరోగ్యం ఏ విధమైన నెగిటివ్ ప్రభావం చూపించదంట. వీరు కోల్పోయిన రక్తం దాదాపు 48 గంటల్లో తిరిగి పొందుతారంట. అంతే కాకుండా, మూడు లేదా నాలుగు వారాల్లో ఎర్ర రక్తకణాలు కూడా ఉత్పన్నం అవుతాయంట. అందుకే రక్త దానం చేయడానికి ఎవరూ భయపడాల్సిన పనే లేదు అని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. అంతే కాకుండా రక్తదానం చేయడం వలన గుండె పోటు వచ్చే ప్రమాదం చాలా వరకు తగ్గుతుదంట. అంతే కాకుండా తరచుగా రక్తదానం చేయడం వలన కొలెస్ట్రాల్ స్థాయిలు అనుకూలంగా ఉంటాయంట. అంతే కాకుండా అధిక రక్తపోటు సమస్య నుంచి కూడా చాలా త్వరగా బయటపడుతారంట. అందుకే రక్తదానం చాలా మంచి ఆరోగ్య కరమైన ప్రక్రియ అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

## రోజూ తినే అన్నంతో ఆరోగ్యానికి ముప్పా..!



ప్రతి రోజూ మనకు శక్తినిచ్చే అన్నం.. ఇప్పుడు ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. వేగంగా మారిపోతున్న వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా ఉష్ణోగ్రతలు పెరగడం, గాలిలో కార్బన్ డయాక్సైడ్ స్థాయి పెరగడం లాంటి అంశాలు మన పంటలపై విపరీత ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా వరి ధాన్యం విషపదార్థాలను అధికంగా శోషించుకుంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. గ్లోబల్ వైద్య జర్నల్ లో వచ్చిన అధ్యయన వివరాల ప్రకారం.. 2050 నాటికి ఆసియా ఖండంలోని అనేక దేశాల్లో ప్రధానంగా తినే అన్నం వల్ల క్యాన్సర్ ముప్పు పెరిగే అవకాశముందని తేలింది. వీటిలో భారత్, చైనా, బంగ్లాదేశ్, నేపాల్, వియత్నాం, థాయిలాండ్, ఫిలిప్పీన్స్ లాంటి దేశాలు ముందు వరుసలో ఉన్నాయి. ఈ పరిశోధన అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నిర్వహించారు. తాజా సమాచారం ప్రకారం.. వాతావరణంలో జరిగే మార్పుల వల్ల నేలలోని మూలకాలు మారిపోతున్నాయి. ముఖ్యంగా ఆర్సెనిక్ అనే విషపదార్థం స్థాయి పెరుగుతోందని అధ్యయనంలో తేలింది. ఈ ఆర్సెనిక్ అన్నంలోకి చాలా సులభంగా చేరుతుంది. మట్టిలో ఉండే ఆర్సెనిక్, సాగునీటిలో ఉన్న ఆర్సెనిక్ వలన వరి ధాన్యంలో ఇది ఎక్కువగా నిల్వ ఉంటుంది. వండే సమయంలో ఉపయోగించే నీటిలో ఆర్సెనిక్ ఉంటే అది కూడా అన్నంలోకి చేరే అవకాశం ఉంటుంది. మన శరీరంలో ఆర్సెనిక్ చేరితే ఇది ఊపిరితిత్తులు, మూత్రాశయం, చర్మం లాంటి అవయవాలలో క్యాన్సర్ ఏర్పడే అవకాశాన్ని పెంచుతుంది. ఇది మాత్రమే కాకుండా.. గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు కూడా పెరుగుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే ముందుగా మట్టి నీటి నాణ్యతపై కఠిన నియంత్రణ అవసరం. అలాగే వరి సాగు విధానాల్లో మార్పులు తీసుకురావాలి. ప్రాంతాల వారీగా పర్యావరణ పరిరక్షణ, శుద్ధి విధానాలు పాటించడం ద్వారా దీన్ని నియంత్రించవచ్చు. వర్షపు నీటి వాడకం, పదార్థాల శుద్ధి, ఆరోగ్యదాయక వంట నీటి వినియోగం లాంటి అంశాలపై గ్రామ స్థాయిలో అవగాహన పెరగాలి. అన్నం మన జీవితంలో విడదీయరాని భాగం. అయితే మారుతున్న వాతావరణం అన్నంపై చూపే ప్రభావం మన ఆరోగ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. కాబట్టి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అన్నం పండించడంలో, శుద్ధి చేయడంలో, వాడటంలో మార్పులు తీసుకురావడం చాలా అవసరం.

## రోజూ పాలు తాగడం ఆరోగ్యానికి మంచిదేనా..?



మన అందరికీ పాలు ఆరోగ్యానికి మంచిదనే అభిప్రాయం ఉంది. రోజూ ఉదయం లేదా సాయంత్రం వేళ చాయ్ లేదా కాఫీగా తీసుకోవడం మనలో చాలా మందికి అలవాటు. పన్నీరు, చీజ్, వెన్న, ఐస్ క్రీమ్, మిల్క్ షేక్ లు లాంటి అనేక రూపాల్లో పాలు మన రోజువారీ ఆహారంలో భాగమవుతుంటాయి. అయితే నిత్యం పాలను తీసుకోవడం శరీరానికి మేలు చేస్తుందా..? పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్ డి లాంటి ముఖ్యమైన పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల ఎముకలు గట్టిపడుతాయి. నిత్యం పాలు తాగడం ద్వారా ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ పోషకాలు కీళ్ళను బలంగా, ఆరోగ్యంగా ఉంచడంలో కీలకం. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఎముకలు బలహీనమవకుండా ఉండటానికి పాలు ఉపయోగపడుతాయి. బరువు తగ్గాలనుకునేవారు పాలను తమ డైట్ లో చేర్చుకోవచ్చు. ఎందుకంటే పాలలో కార్బోహైడ్రేట్స్, ఫ్యాట్, ప్రోటీన్ సమతుల్యంగా ఉంటాయి. ఇవి తీసుకున్న వెంటనే పొట్ట నిండిన అనుభూతిని కలిగించి మళ్లీ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. పాలలో ఉండే బ్రాంచ్డ్ చెయిన్ అమినో యాసిడ్స్, కేసిన్, వెయ్ ప్రొటీన్ లు శరీరంలో కండరాలు పెరగడానికి, గట్టిగా మారడానికి సహాయపడుతాయి. ప్రతిరోజూ పాలను తగిన మోతాదులో తీసుకుంటే టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా షుగర్ డ్రింక్స్ బదులుగా పాలు తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించుకోవచ్చు. ఇది రక్తంలో ఇన్సులిన్ సమతుల్యతను మెరుగుపరుస్తుంది. పాలలో ఎక్కువగా ఉండే పొటాషియం కారణంగా ఇది గుండెకు మంచి రక్షణ ఇస్తుంది. రక్తపోటు నియంత్రణ, స్ట్రోక్ ప్రమాదం తగ్గడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. పాలలో ఉండే కాల్షియం వల్ల కొన్నిసార్లు పేగు క్యాన్సర్ ప్రమాదం కూడా తగ్గుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. కానీ కొన్ని అధ్యయనాలు చెబుతున్నదాని ప్రకారం.. ఎక్కువ మోతాదులో పాలను తరచుగా తీసుకుంటే ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం పెరుగుతుందట. దీని వెనుక కారణం పాలలో ఎక్కువగా ఉండే కాల్షియమే. అయితే దీన్ని బట్టి ప్రతి రోజూ పాలు తాగితే క్యాన్సర్ వస్తుందని చెప్పలేం. ఇంకా ఈ విషయంపై స్పష్టతకు మరిన్ని పరిశోధనలు అవసరం. పాలు మంచివే అయినా.. తగిన మోతాదులో తీసుకోవడం మంచిది. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితిని బట్టి డైట్ ను మార్చుకోవాలి. ప్రోటీన్, కాల్షియం, విటమిన్ డి లాంటి పోషకాల అవసరం ఉన్నవారికి పాలు సహజంగా మంచి ఎంపిక. అయితే పాలు సంబంధిత ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహాతో మాత్రమే తీసుకోవాలి.

# సినిమా

## ‘బిచ్చగాడు 3’ విడుదల ఎప్పుడో చెప్పిన విజయ్ ఆంటోనీ



తమిళ నటుడు విజయ్ ఆంటోనీ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం ‘మార్గన్’ క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తుండగా.. విజయ్ ఆంటోనీ ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోనీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను తెలుగులో సురేష్ ప్రొడక్షన్ విడుదల చేయబోతుంది. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో ముచ్చాటించాడు విజయ్. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారని విజయ్ తెలిపాడు. బిచ్చగాడు సినిమా హిట్ అయినట్లుగానే మార్గన్ సినిమా కూడా తెలుగులో మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు విజయ్. అయితే ఈ మీట్‌లో మీడియా అడుగుతూ.. మీ దర్శకత్వంలో సినిమా ఎప్పుడు వస్తుందని అడుగగా.. విజయ్ సమాధానమిస్తూ.. ప్రస్తుతం నేను బిచ్చగాడు 3 సినిమాను తెరకెక్కిస్తున్నాను. 2027లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫస్ట్ రెండు పార్టుల కంటే భిన్నంగా ఈ సినిమా ఉండబోతుందని విజయ్ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక సైకో స్విమ్మర్ అమ్మాయిలకు ఒక వింత డ్రగ్‌ను ఇచ్చి హత్య చేస్తుంటాడు. ఈ డ్రగ్ ప్రభావం వల్ల వారి భాదితుల శరీరాలు నల్లగా మారి ప్రాణాలు కోల్పోతాయి. అయితే ఈ కేసును దర్యాప్తు చేసే పోలీస్ అధికారి పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించనున్నారు. దర్యాప్తులో భాగంగా అతను కూడా ఈ డ్రగ్ బారిన పడి, అతని శరీరంలో సగం నల్లగా మారడం ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఈ హత్యల వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి, హంతకుడిని విజయ్ ఆంటోనీ ఎలా పట్టుకుంటాడనేది సినిమా ప్రధాన కథాంశం.




## కన్నప్ప బుకింగ్స్ మాములుగా లేవుగా.. 24 గంటల్లోనే లక్షకి పైగా..

మంచు విష్ణు కన్నప్ప మరి కొద్ది గంటలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ఈ క్రమంలో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా కొనసాగుతున్నాయి. ప్రేక్షకుల రెస్పాన్స్ చూసి మరోసారి మంచు విష్ణు కృతజ్ఞతలు తెలిపారు. ‘కన్నప్ప’ కోసం ముందస్తు బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. 24 గంటల్లోనే 1,15,000 టికెట్లు అమ్ముడయ్యాయి, అని ఈ విషయాన్ని ట్విట్టర్‌లో తెలిపారు. ఈ రేంజ్‌లో టికెట్ బుకింగ్స్ జరుగుతుండటంతో ఈ మూవీ తొలిరోజే భారీ ఓపెనింగ్స్ రాబట్టడం ఖాయమని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ రకమైన ప్రీ-రిలీజ్ ప్రేమ తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని విష్ణు అన్నారు. కన్నప్పకు ఇలాంటి మద్దతు ఇచ్చిన ప్రతి సినీ ప్రేమికుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అంటూ మంచు విష్ణు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ ఇండియా భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇక ‘కన్నప్ప’ సినిమా ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్ షోలు జరుపుకుంటుంది, అలాగే ఇండియాలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీమియర్స్ మొదలవుతాయి. ఈ సినిమాను శివ భక్తుడు ‘కన్నప్ప’ జీవిత కథ ఆధారంగా నిర్మించారు. ఈ ప్రాజెక్టుపై మంచు విష్ణు అండ్ టీమ్‌కు చాలా నమ్మకముంది. హిందీ ఫైనల్ కాపీని ఇప్పటికే పలువురు ప్రముఖ సినీ వ్యక్తులు చూసి చిత్రం చాలా బాగుందని తెలియజేశారు. మంచు విష్ణు ఈ చిత్రాన్నితన డ్రీమ్ ప్రాజెక్ట్ గా భావిస్తున్న నేపథ్యంలో మూవీని భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి నైపుణ్యంతో రూపొందించారు. %ఎఫీశ%, భారీ లొకేషన్స్ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది.



## వెండితెరపైకి దశావతారాలు..

### పన్నెండేళ్లలో 7 సినిమాలు.. ఏవి ఎప్పుడంటే?

ప్రముఖ నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ తాజాగా క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి పన్నెండేళ్ల ప్రణాళికతో మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసీయూ) అనే ప్రాజెక్ట్ ప్రారంభించింది. ఈ యూనివర్స్‌లో భాగంగా రానున్న తొలి చిత్రం ‘మహావతార్ నరసింహ’. అశ్విన్ కుమార్ దర్శకత్వంలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయి, చైతన్య దేశాయి నిర్మించారు. ఈ చిత్రం 3డీ ఫార్మాట్‌లో ఐదు భాషల్లో జూలై 25న రిలీజ్ కానుంది. సామ్ సీఎస్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి ‘రోర్ ఆఫ్ నరసింహ...’ పాటను రిలీజ్ చేశారు. సామ్ సీఎస్, రాకేందు మౌళి సాహిత్యం అందించి, పాడారు. ఈ సందర్భంగా అశ్విన్ కుమార్ మాట్లాడుతూ%-% “ఇది కేవలం సినిమా కాదు... ఆధ్యాత్మిక అనుభూతి” అన్నారు. “ఇప్పుడు మన కథలు వెండితెరపై అలరించబోతున్నాయి. ఇదో అద్భుతమైన సినిమా ప్రయాణం” అని శిల్పా ధవాన్ తెలిపారు. ఇదిలా ఉంటే... ఎంసీయూ దశావతారాలను తెరపైకి తీసుకొస్తుంది. 2025లో నరసింహ, 2027లో పరశురామ, 2029లో రఘునందన్, 2031లో ద్వారకాధీశ్, 2033లో గోకులానంద, 2035లో మహావతార్ కల్కి పార్ట్ 1, 2037లో మహావతార్ కల్కి పార్ట్ 2 ’ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ తెలిపారు.

### నేషనల్ క్రష్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..!


## ఇలా చేస్తే రష్మికను కలిసే ఛాన్స్.. చాలా ఈజీ గురూ..



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనకు కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెప్తుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.

## మురుగన్ పుస్తకంతో దర్శనమిచ్చిన ఎన్టీఆర్.. ఆ సినిమా కోసమేనా.!






యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ (వర్కింగ్ టైటిల్) అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2 ని విడుదలకు సిద్ధం చేశాడు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన “మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ (%వీబతీబస్త్రు: ఎష్ట్రవ వాశీతీస శీట ఔఋతీ, ఎష్ట్రవ +శీస శీట ఔఱంసశీవ%) అనే పుస్తకం కనిపించింది. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో రానుండగా.. మురుగన్ కథతో రాబోతుంది. దీంతో ఈ సుబ్రహ్మణ్యుడి గురించి తెలుసుకుంటున్నాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# టెక్నాలజీ ద్వారా జీరో క్రైం..

-మొదటిపేజీ తరువాయి

అయ్యారు. సీఎంకు గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆర్వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ ఏఐ హ్యాకథాన్ నిర్వహించారు. హ్యాకథాన్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే కృత్రిమ మేధ హ్యాకథాన్ ప్రారంభించారు. అయితే.. పోలీస్ ఏఐ హ్యాకథాన్ మూడు రోజుల పాటు జరగనుంది. పోలీస్ శాఖలో కృత్తిమ మేథ వినియోగంపై పలు ప్రదర్శనలు జరిగాయి. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశామని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. టెక్నాలజీ లేనప్పుడే తానేంటో చూపించానని ఉద్ఘాటించారు. ఇప్పుడు టెక్నాలజీ ఉంది.. ఎవరైనా తప్పు చేస్తే ఏం చేయాలో చేసి చూపిస్తానని హెచ్చరించారు. పల్నాడులో ఏం జరిగిందో మీరు చూశారని తెలిపారు. తప్పు చేసి మళ్లీ బుకాయిస్తున్నారని జగన్‌పై మండిపడ్డారు. గంజాయి పండిస్తాం తమను అడగొద్దని అంటే తాటతీస్తానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. తెనాలిలో రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌ని మాజీ సీఎం జగన్ పరామర్శించారని దుయ్యబట్టారు. గంజాయి బ్యాచ్ కోసం శాంతిభద్రతల సమస్య సృష్టిస్తే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. జగన్ తన బాబాయిని చంపి నా మీద నెపం మోపి నాటకాలు ఆడారని ధ్వజమెత్తారు సీఎం చంద్రబాబు. వివేకాది గుండెపోటు అని ప్రచారం చేసి పోస్టుమార్టం తర్వాత డ్రామా ఆడారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పోలీసులు అప్పుడు ఏమాయిపోయారని ప్రశ్నించారు. ఘోరాతి ఘోరంగా చంపినవాళ్లు రాజకీయాలకు అర్హులా అని నిలదీశారు. ఒకప్పుడు రౌడీల పక్కన నిలబడాలంటేనే రాజకీయ నేతలు సిగ్గుపడేవాళ్లని అన్నారు. ఇప్పుడు రౌడీలే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తామని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో పోలీసులే చొరవ తీసుకోవాలని సూచించారు. సీబీఎన్ సీఎంగా ఉంటే క్రిమినల్స్‌కు చోటు ఉండదని స్పష్టం చేశారు. నేర నియంత్రణ అదుపులో ఉన్న రాష్ట్రాల్లోనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




గ్రీవెన్స్ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు

శనివారం నుంచి రెండు రోజులపాటు టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. చంద్రబాబు రాక సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు చేపట్టారు. రేపు(శనివారం) పార్టీ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఎల్లుండి(ఆదివారం) ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. జూన్ 2వ తేదీ నుంచి ప్రజల్లోకి కూటమి నేతలు వెళ్లేలా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు కూటమి నేతలు వివరించనున్నారు. ఈ కార్యచరణపై నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

టెక్నాలజీ ద్వారా జీరో క్రైం..

ర్యాపిడో వ్యవస్థాపకులు మన గుంటూరుకు చెందిన వారే. యాప్ ద్వారా ఆటోలను అనుసంధానం చేసి ప్రయాణ సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు అది బిలియన్ డాలర్ల కంపెనీ గా మారింది. వినూత్నంగా ఆలోచిస్తే ప్రపంచాన్ని శాసించే అవకాశం వస్తుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చాం. టెక్నాలజీ ద్వారా జీరో క్రైం సాధ్యం. ఆడబిడ్డలను వేధిస్తే అదే వారికి చివరి రోజు కావాలి. వైఎస్ వివేకానందరెడ్డి హత్యలో అసలు విషయం గూగుల్ టేకౌట్ ద్వారా బయటికొచ్చింది. సాంకేతికత సరిగ్గా వినియోగించుకుంటే ఫలితాలు వస్తాయి. మాజీ సీఎం తెనాలికి వచ్చి గంజాయి బ్యాచ్ ను పరామర్శించారు. ప్రజలను వేధించే వారిని అలాగే వదిలేయాలా. బాబాయ్‌ని చంపి ఎన్ని నాటకాలు ఆడారో మీరు చూశారు. టీవీల్లో గుండెపోటు.. పోస్ట్ మార్టం తర్వాత గొడ్డలి పోటు అయింది. తెల్లారే సరికి ఆ కత్తి నా చేతిలో పెట్టి నారాసుర రక్త చరిత్ర అన్నారు. ఆ రోజే హంతకులను అరెస్టు చేయకపోవటం తప్పు. అలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులు కాదు. ఒకప్పుడు రౌడీ పక్కన నిలబడాలంటే రాజకీయ నాయకులు సిగ్గు పడేవారు. ఇప్పుడు రౌడీలు రాజకీయ నాయకులుగా మారారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు" అని చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్‌లోని బాబు మోసాలు, దుర్మార్గాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించిన అనంతరం.. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు మోసాలను గుర్తుచేసేందుకే ఈ కార్యక్రమం. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు... ఇప్పుడు సంపద ఎలా సృష్టించాలో, సూపర్ సిక్స్ హామీలు ఎలా అమలు చేయాలో చెవిలో చెప్పాలంటున్నారు!. హామీలను తేలికగా ఇచ్చినట్లే.. అంతే తేలికగా కొట్టిపారేస్తుంటారాయన. అందుకే ఏడాది కాలంలోనే చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు సర్కార్ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలందరినీ జైల్లో పెట్టాలన్నది చంద్రబాబు కోరిక. వైఎస్సార్ సీపీ నేతలపై దాడులు చేసి.. బాధితులపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారు. కానీ వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా.. చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేయలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అన్ని ఆధారాలతోనే చంద్రబాబుపై కేసు నమోదు చేశాం. .. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన మంచి చాలా ఉండేది. చంద్రబాబు దుర్మార్గాలను చెబుతూ పోతే వారం రోజులు పడుతుంది. చంద్రబాబు మోసాలు, దుర్మార్గాలను గిన్నిస్ బుక్‌లోకి ఎక్కించొచ్చు. అబద్ధాలను ప్రచారంలో చంద్రబాబును మించినవారు లేరు. రాష్ట్రంలో మట్టి, ఇసుకను ఎల్లో మాఫియా మింగేస్తోంది. కూటమి నేతలు ఇళ్లకు వస్తే నిలదీయడానికి.. చంద్రబాబు మెడలు వంచడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మన దేశంలో రీకాల్ సిస్టం లేదు.. లేకపోతే చంద్రబాబు సర్కార్‌కు పదవీ గండం ఉండేది.

.. హామీలపై ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గం. గడికోట శ్రీకాంత్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం దారుణం. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిత్వ హననం చేసేందుకు, ఆయన్ని లేకుండా చేసేందుకు టీడీపీ కుట్రలు చేస్తోంది. ఆయనకు ఉన్న భద్రతను తొలగించింది. పేరుకే జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత.. ఆచరణలో అమలు చేయడం లేదు.

.. సింగయ్య మృతి కేసులో జగన్‌పై కేసు నమోదు.. దుర్మార్గానికి పరాకాష్ట. ఎన్ని బెదిరింపులు వచ్చినా సత్తెనపల్లి లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని చూసేందుకు జనం పోటెత్తారు. వైఎస్ జగన్‌ను ఎంత అణచి వేయాలని చూస్తే... అంత ఎదుగుతారు. మంచి పనులు చేస్తే జనం ఆదరిస్తారన్న విషయాన్ని చంద్రబాబు గ్రహించాలి. వైఎస్ జగన్‌కు మద్దతుగా లక్షల మంది ఉన్నారు. వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తే కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. సూపర్ సిక్స్ పథకాలు ఎలా అమలు చేయాలో బాబు చెవిలో చెప్పాలట..!

.. హామీలను త్రికరణ శుద్ధి తో అమలు చేస్తామని చెప్పి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట తప్పారు. అందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. ఇంటింటికీ వచ్చే మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలను నిలదీయాలి. చంద్రబాబు మోసాలను ప్రజల్లో తీసుకెళ్లండి" అని సజ్జల పార్టీ శ్రేణులను ఉద్దేశించి పిలుపు ఇచ్చారు.

ఇంకా రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్ట్ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు చంద్రబాబు మోసాలను వివరించారు.

"టీడీపీ కూటమి గెలుపు పై ఇప్పటికీ ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి. ఈవీఎంల అక్రమాల ద్వారా గెలిచారని ప్రజలు భావిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు సర్కార్ విఫలమైంది. చంద్రబాబు అక్రమ కేసులకు వైఎస్సార్ సీపీ నేతలు భయపడరు. నారా లోకేష్ రెడ్ బుక్‌ను ఎడమ కాలితో తన్ని ఎదిరిస్తాం. ప్రజలకు అండగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ ఉంటారు"

ప్రజా సమస్యలపై పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడరు?. దళిత, గిరిజన బాలికల పై అఘాయిత్యాలు జరిగితే పవన్‌కు పట్టదా?.

చంద్రబాబు మోసాలను ప్రజల్లో కి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అనేక హామీలు ఇచ్చారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదు. చంద్రబాబుకు తెలిసిన ఏకైక విద్య వెన్నుపోటు. అప్పుడు ఎన్టీఆర్ కు... ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనుడు చంద్రబాబు నాయుడు. ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే. నవరత్నాలను పకడ్బందీగా అమలు చేసి వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. ఇప్పుడు వైఎస్సార్ సీపీ పోరాట ఫలితంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం. టీడీపీ కూటమి పై రోజు రోజుకూ ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. టీడీపీ ఓటమి ఖాయం అని చాలా సర్వేలు వెల్లడిస్తున్నాయి. చంద్రబాబు, లోకేష్ ప్రతి రోజూ జగన్ జపం చేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం లో రైతులకు గిట్టుబాటు ధరలు దక్కటం లేదు. రైతులను గాలికొదిలేసి... మద్యం వ్యాపారులకు మాత్రమే చంద్రబాబు గిట్టుబాటు ధరలు కల్పించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులన్నీ అమరావతి లో ఖర్చు చేస్తున్నారు. మిగిలిన జిల్లాల అభివృద్ధిపై చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యం వహిస్తోంది.

# చంద్రబాబు వ్యాఖ్యలు.. విశ్వాసం పెంచేందుకేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫుల్లు కాన్ఫిడెన్స్ లో ఉన్నారు. ఆయన ఎక్కడకు వెళ్లినా ఒక మాట మాత్రం ఖచ్చితంగా చెబుతున్నారు. మళ్లీ ఆ భూతాన్ని రానివ్వనంటూ వివిధ వర్గాల వారికి హామీ ఇస్తున్నారు. అంటే జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కారని చంద్రబాబు ఫిక్స్ అయినట్లే కనిపిస్తుంది. తాజాగా ఫిక్కీ సమావేశంలోనూ జగన్ పేరు ఎత్తకుండా ఆ భూతాన్ని మళ్లీ రానివ్వనని, నాది హామీ అంటూ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. కొత్త రాష్ట్రంలోనూ, నూతన రాజధానిలోనూ పెట్టుబడులు సమకూరాలంటే ఖచ్చితంగా అలాంటి హామీ ఇవ్వాల్సిందేనని, అందుకే చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండ ఉండి ఉండవచ్చు అన్న విశ్లేషణలు వినపడుతున్నాయి.. రాకుండా అడ్డుకోవడానికి చంద్రబాబు వల్ల సాధ్యం కాదు. కాకపోవచ్చు కూడా. అధికార పార్టీ అది ఏదైనా.. వైసీపీ అయినా టీడీపీ అయినా మరొకటి అయినా ప్రజలు మార్పు కోరుకుంటారు. రానివ్వకుండా ఉండేది ఓటర్లు మాత్రమేనని వైసీపీ నేతలు అంటున్నారు. చంద్రబాబు చేసే పనులను ప్రజలు గమనిస్తున్నారని, ఏడాదిలోనే ఒక ప్రభుత్వంపై ఇంతటి వ్యతిరేకత వ్యక్తమవ్వడం ఎక్కడా చూడాలేదని వైఎస్ జగన్ సాక్షాత్తూ వ్యాఖ్యానించారు. అధికార పార్టీపై సహజంగా వ్యతిరేకత ఉంటుంది. ఎంత మంచి చేసినా కొందరికే అందుతుంది. మిగిలిన వారిలో అసంతృప్తి రగులుతుంది. మరొకవైపు ఎమ్మెల్యేలపై పెరిగే అసంతృప్తి ఎన్నికల సమయానికి కాని తెలియదు.. వైసీపీ అధినేత జగన్ కూడా ఆ అసంతృప్తిని గమనించి చాలా మంది ఎమ్మెల్యేలను మొన్నటి ఎన్నికల్లో నియోజకవర్గాలనే మార్చారు. మంత్రులను కూడా వదిలిపెట్టకుండా షిఫ్ట్ చేసేశారు. అయినా అలా మార్చిన వారిలో ఎవరూ గెలవకపోవడం ఇక్కడ చూడాలి. ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును కూడా ప్రజలు బేరీజు వేసుకుంటారు. ఏపీ ఎన్నికలు పార్లమెంటు, అసెంబ్లీ ఒకేసారి జరుగుతాయి కాబట్టి తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం పనితీరు ప్రభావం కూడా కొంత పడుతుంది. అది అడ్వాంటేజిగా మరుతుందా? లేక అదే ఇబ్బందిగా తలెత్తుతుందా? అన్నది ఫలితాల తర్వాత మాత్రమే తేలుతుంది. అంతే కాని నేతల చేతుల్లో ఒకరి గెలుపును అడ్డుకోవడమంటే ఇప్పటికీ కొందరే దశాబ్దాల నుంచి ముఖ్యమంత్రులుగా చెలామణి అయ్యేవారు. తమిళనాడు వంటి రాష్ట్రంలో బీజేపీ ఇప్పటి వరకూ కాలుమోపకపోవడాన్ని కూడా ఉదహరిస్తున్నారు. అది ఎన్ని ట్రిక్కులు ప్లే చేసినా చివరకు తమిళనాడు విషయానికి వచ్చేసరికి రాజకీయంగా ఇబ్బంది పడుతుంది. అక్కడ పొత్తులు కూడా పనిచేయడం లేదు. తెలంగాణలోనూ సుదీర్ఘకాలం నుంచి చేస్తున్న పోరాటం విజయం వైపు నడవలేదు. మహారాష్ట్రలో ఒకసారి బీజేపీని కూడా కాదని అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రజలు పట్టం కట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అందుకే నేతల చేతుల్లో ఒకరి గెలుపు ఆపడం సాధ్యపడదని, అయితే ఆ మాత్రం నమ్మకం లేకపోతే ముందుకు వెళ్లలేక అలా చెప్పుకుంటూ వెళతారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మూడు పార్టీలు కలిసినా విజయం సాధిస్తాయన్న నమ్మకం ఉండదు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత మూడు పార్టీలపై పడుతుంది. నిరుద్యోగులకు అసలైన పండగ అందరూ కార్యకర్తలకు... తెలంగాణలో వరసగా రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి కూడా తమదే విజయమని కేసీఆర్ ధీమాగా ఉన్నారు. తానే శాశ్వత ముఖ్యమంత్రి భ్రమించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను పెద్దగా మార్పు చేయకుండానే ఎన్నికలకు వెళ్లి చేతులు కాల్చుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇక కార్యకర్తలకు అందరికీ న్యాయం జరగదు. ఏ పార్టీ అయినా కొందరికే వారి అవసరాలను తీర్చగలుగుతుంది. స్థానిక ఎమ్మెల్యేలు కూడా వేల సంఖ్యలో ఉన్న ముఖ్యమైన కార్యకర్తలను మెప్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. అందుకే కార్యకర్తలు కూడా ప్రతి ఎన్నికల్లో తమ వైఖరిని మార్చుకుంటారన్న రాజకీయ విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరి భూతాన్ని రానివ్వనన్న ధైర్యం చంద్రబాబు లో రావడానికి కారణమేంటో మాత్రం తెలియదు.

## కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదు

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఉద్ఘాటించారు మంత్రి గొట్టిపాటి రవి కుమార్. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

**విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలి: గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## బాల సంరక్షణ యోజన కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం

-మొదటిపేజీ తరువాయి

సుమామణి కుమార్తెకు అందేలా చర్యలు తీసుకున్నట్లు పురందేశ్వరి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడించారు.

## కొత్త ప్లాన్‌లతో జగన్ వ్యూహాలు

-మొదటిపేజీ తరువాయి

టీం మోహిత్ రెడ్డిని విచారించనుంది. ఆ తర్వాత మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయి. చివారఖరుగా జగన్ వైపు సిట్ చూసే అవకాశముందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మరొక వైపు ఇదే కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా ఈ కేసును సీరియస్ గా తీసుకుని మద్యం కుంభకోణం ద్వారా అందిన నిధులను మనీలాండరింగ్ చేసినట్లు కూడా ఈడీ తన కోణంలో దర్యాప్తు చేస్తుంది. మద్యం కుంభకోణంలో వచ్చిన నగదును కొంత భాగం మొన్నటి ఎన్నికలకు వినియోగించారని సిట్ దర్యాప్తులో వెల్లడయింది. నేతలను అరెస్ట్ చేసినంత మాత్రాన పార్టీ బలహీనం కాదు. అదే పార్టీ అధినేత ను కేసుల్లో ఇరికిస్తే నేతల నుంచి క్యాడర్ వరకూ భయపడే అవకాశముందని భావించి త్వరలోనే జగన్ అరెస్ట్ జరగవచ్చున్న ప్రచారం ఏపీ వ్యాప్తంగా చర్చజరుగుతుంది. దీంతో పాటు జగన్ కూడా అరెస్ట్ కావడానికి మానసికంగా సిద్ధంగానే ఉన్నారు. అందుకే ప్రతి సమావేశంలో అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే మూడు నాలుగు నెలల తర్వాత బెయిల్ పై బయటకు వస్తామని, భయపడేది లేదని చెబుతుండటం ఇందుకు అద్దం పడుతుంది. అందుకే జగన్ కూటమి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంలో చంద్రబాబు సర్కార్ పై నేరుగా ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమయ్యారని కనపడుతుంది. దాదాపు నలభై రోజుల పాటు సాగే రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో తర్వాత మరొక కార్యక్రమంతో జనం ముందుకు వెళ్లాలని జగన్ టీం ప్లాన్ చేసుకున్నట్లు కనపడుతుంది. అందుకోసం వరసగా ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ వారికి మద్దతుగా ఒకదాని వెంట మరొకటి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు కనపడుతుంది. ఇప్పటికే జగన్ టీం దీనికిసంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఒకవేళ తాను జైలుకు వెళ్లినా నేతలు ఆ కార్యక్రమాలను అమలు చేసేలా ప్లాన్ చే?యాలని ముఖ్య నేతలకు జగన్ ఇప్పటికే సూచించినట్లు తెలిసింది. ఏడాది ముందు నుంచే పదకొండు సీట్లు వచ్చినా క్యాడర్ లో నీరసం ఆవరించకుండా వి

## లడ్డులో కెమికల్ తో కూడిన ఆయిల్ తేల్చి చెప్పిన దర్యాప్తు బృందం



**తిరుమల :** టీటీడీ లడ్డూ వివాదం ఒక కొలిక్కి వచ్చేలా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డులో జంతు కొవ్వు కలిపారని సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో ఇది పెను వివాదానికి దారి తీసింది. దీంతో సుప్రీంకోర్టు స్పందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. గత కొద్ది నెలలుగా ఈ బృందం తిరుమల కేంద్రంగా విచారణ చేపట్టింది. లడ్డు వివాదానికి సంబంధించి విచారణ ఒక కొలిక్కి తెచ్చే ప్రయత్నం జరిగింది. అయితే శ్రీవారి లడ్డు తయారీకే కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో సైతం ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం కోర్టుకు నివేదించడం విశేషం. కొద్ది రోజులుగా సిబిఐ అధికారి నేతృత్వంలో ఈ విచారణ కొనసాగుతోంది. అయితే ఇటీవల విచారణ నివేదికను హైకోర్టుకు అందించింది ఈ బృందం. తిరుమల తో పాటు కాణిపాకం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, విజయవాడ, కనకదుర్గ, ద్వారకాతిరుమల, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయాల్లో ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని తమ దర్యాప్తులో తేలినట్లు సిబిఐ అడ్వకేట్ హైకోర్టుకు నివేదించారు. అయితే ఇది కల్తీ నెయ్యి అనడం కంటే ఆవు నెయ్యి పేరుతో పామాయిల్ లో కెమికల్స్ కలిపి ఆవు నెయ్యిల కనబడేలా, సువాసన వచ్చేలా చేసి ప్రసాదాలకు సరఫరా చేశారని కోర్టుకు నివేదించారు. దీంతో జంతువు అనే పదం రాకుండా.. పామాయిల్ అని నివేదించడం ఈ కేసులో కీలక పరిణామంగా భావిస్తున్నారు. భక్తుల ఆందోళన తిరుమలలోతయారీకి వినియోగించే నెయ్యిలో జంతువు కలిసిందనే వార్త యావత్ ప్రపంచంలో ఉన్న శ్రీవారి భక్తులను కలచివేసింది. అయితే దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. రాజకీయ దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం తిరుమలలో జంతువు కలిపారని ఆరోపిస్తున్నారని.. నిష్పక్షపాత విచారణ జరగాలని టీటీడీ పూర్వపు అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం దర్యాప్తు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక బృందాన్ని నియమించింది. దీనికి సిబిఐ అధికారి నేతృత్వం వహిస్తున్నారు. అయితే ఇప్పటికే దీనికి సంబంధించి చాలా మంది అరెస్టులు కూడా జరిగాయి. అయితే ఇప్పుడు కేసు తుది దశకు చేరుకుంటోంది. నెయ్యిలో కల్తీ అయితే జరిగిందని అది పామాయిల్ తో కూడిన కెమికల్ అని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కానీ అసలు విషయం పై క్లారిటీ రానుంది కొద్దిరోజుల్లో.. అంతవరకు వెయిట్ చేయక తప్పదు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.